తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 132
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 29-11-2023

ఏదీ తనంత తాను
నీ దరికి రాదు,
శోధించి
సాధించాలి,
అదే ధీరగుణం.
...శ్రీశ్రీ



## జయభేరి అక్షర తూటా



ప్రచారానికి స్థిరపడింది రాజకీయ నాయకుల
నోటికి తాళం పడిపోయింది..

ఇక ఈ రాత్రి మాట్లాడేది పూర్తిగా కరెన్సీ కట్టలే...

మీ ఓటుకు ధర ఎంత పలుకుతుందో
చూసి గర్వపడకు... సిగ్గుపడు..

ఓటును అమ్ముకుంటే చెడిపోతావ్ ఓటును
నమ్ముకుంటే బాగుపడతాం..

ఇదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన సారాంశం...
ఇక మీ ఇష్టం...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్


మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్ ... 2 లో



సమయం లేదు మిత్రమా... 2 లో



అభివృద్ధి చేస్తానని హామీ 3 లో





## దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ..
# మీరే తేల్చుకోవాలి

జయభేరి, సంగారెడ్డి, నవంబర్ 28

జిల్లాలోని జహీరాబాద్లో నిర్వహించిన కాంగ్రెస్ రోడ్ షోలో అగ్రనేత ప్రియాంక గాంధీ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ రోడ్షోకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. జహీరాబాద్లో కార్నర్ మీటింగ్లో ప్రియాంక ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పాటకు ప్రియాంక గాంధీ స్టెప్పులేసి అందరినీ ఉత్సాహపరిచారు. దొరల తెలంగాణ కావాలో... ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రియాంక అన్నారు. దేశంలో ఫామ్ హౌస్లో ఉండి పాలించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఓవైసీ పోటీ చేస్తారని.. తెలంగాణలో అన్నిచోట్ల ఎందుకు పోటీ చేయరని ప్రశ్నించారు.అక్రమాలతో దేశంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ధనిక పార్టీలుగా మారాయన్నారు. రూ.16 వేల కోట్లతో విమానాలు, అదాని రుణాలు మాఫీ చేసే మోడీకి పేదల రుణాల మాఫీ గుర్తుకు రాదని విమర్శించారు. కరోనా సమయంలో దేశ ప్రజలు అల్లాడితే మోడీ ఆదుకోవడంలో విఫలం అయ్యారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు. రెండు లక్షల వరకు ఏకకాలంలో రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 24 గంటలు పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్కు బై బై చెప్పే సమయం ఆసన్నం అయిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యలు చేశారు.



2 లో

## వరంగల్ లో టెక్స్ టైల్ పార్క్
# ఏర్పాటు చేస్తాం

### వరంగల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసిఆర్ వరంగల్

తెలంగాణ చరిత్రకు సాక్షిభూతం వరంగల్. ఉద్యమంలో వరంగల్ కీలక పాత్ర పోషించింది. రాష్ట్ర రాజముద్రలో కాకతీయ కళాతోరణం ఉంది. అభ్యర్థుల గుణాలు, పార్టీ చరిత్ర ఏందో చూడాలి.

## అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

4

## విశ్వాస ఘాతకుడు రెడ్యానాయక్



జయభేరి, మహబూబాబాద్, నవంబరు 28

సర్పంచ్ నుంచి మంత్రి వరకు కాంగ్రెస్ ద్వారానే అనేక పదవులు అనుభవించి, స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్ దొరల పంచన చేరిన డీఎస్ రెడ్యానాయక్ కుటుంబ దందాలకు కాంగ్రెస్ ఓటుతో సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ విజయభేరి సభ ను మహబూబాబాద్

మిగతా 2 లో

## సొరంగంలోని కూలీలను రక్షిస్తున్న శివయ్య

జయభేరి, డెహ్రాడూన్, నవంబర్ 28 :

ఉత్తరాఖండ్ ఉత్తర కాశీలోని సిల్క్యారా టన్నెల్ కూలిన దుర్ఘటన జరిగి దాదాపు 16 రోజులు అయింది. 41 మంది కార్మికులు గత 16 రోజులుగా ఆ సొరంగంలో చిక్కుకు పోయారు. వీరిని రక్షించడానికి ప్రభుత్వం ఎన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ సొరంగం నుంచి కూలీలను ఇప్పటివరకు బయటకు తీయలేక పోతున్నారు. అయితే సొరంగంలో చిక్కుకున్న కార్మికులకు అవసరమైన ఆహారాన్ని, ఆక్సిజన్ ను అందిస్తూ ఉంది. అయితే సొరంగంలో చిక్కుకున్న కార్మికుల భద్రత కోసం ఇప్పుడు స్వయంగా శివయ్య చేరుకున్నాడని స్థానికులు నమ్ముతున్నారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యం ఇదిగో అంటూ సోమవారం ఈ సొరంగం నుంచి ఒక ఆహ్లాదకరమైన చిత్రం చూపిస్తున్నారు. ఆ చిత్రంలో శివుడు తాండవ భంగిమలో కనిపిస్తున్నాడు. సొరంగంలో చిక్కుకున్న కూలీలను రక్షిస్తోంది భోళాశంకరుడే అని .. ఆయన కైలాష్ నుండి సిల్క్యారా చేరుకున్నారంటూ బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ఈ చిత్రం చూసిన తర్వాత స్థానిక ప్రజలతో పాటు రెస్క్యూ టీమ్పై కూడా ఆశలు చిగురించాయి. ఇప్పుడిప్పుడే కార్మికులను సురక్షితంగా సొరంగం నుంచి బయటకు తీసుకుని రావడం ఖాయం అనే ఫీలింగ్ కలుగుతోందని అంటున్నారు. ఈ శివుడికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో నిరంతరం వైరల్ అవుతున్నాయి. సొరంగం ప్రవేశద్వారంతో ఉన్న ఈ చిత్రంలో శివుడు ప్రత్యక్ష రూపంలో కనిపిస్తున్నాడు.సొరంగంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా వెలుపలికి రావడానికి కేంద్ర, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. రక్షణ కోసం సైన్యం కూడా మోహరించింది. అయినప్పటికీ ఇంకా విజయం సాధించలేదు. దేశం మొత్తం దీని గురించి ఆందోళన చెందుతోంది. కార్మికులు ప్రాణాలతో బయటపడాలని దేశ వ్యాప్తంగా దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఆదివారం ఉత్తర కాశీలోని అన్ని దేవాలయాలలో శివునికి పూజలు చేశారు.బాధిత కూలీలకు ప్రాణదానం చేయమంటూ భగవంతుడిని ప్రార్థించారు. 24 గంటల్లోనే సొరంగం ప్రవేశ ద్వారం వద్ద శివయ్య చిత్రం కనిపించడం దైవానుగ్రహం అంటున్నారు. అంతేకాదు రెస్క్యూ టీమ్ ఏ క్షణమైనా, ఎప్పుడైనా సొరంగం నుండి కార్మికులను బయటకు తీసుకురావడంలో విజయం సాధించవచ్చని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ధన ప్రవాహంలోనూ.. నెంబర్ వన్



జయభేరి, హైదరాబాద్, నవంబర్ 28 :

తెలంగాణలో పోలింగ్ పండుగకు వేళయింది.. ప్రచారానికి ఇంకా కొన్ని గంటల మాత్రమే గడువు మిగిలింది. దీంతో తెరవెనుక ప్రలోభాల పర్వాన్ని ఉధృతం చేశాయి అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు. ఈ క్రమంలో బుసలు కొడుతున్న నోట్ల కట్టలు.. బయటపడుతున్నాయి.ప్రజాస్వామ్యపు అతి పెద్ద పండుగ ఎన్నికలు.. నోట్ల జాతరగా మారిపోయింది. ఓట్ల పండుగ కోట్ల రూపాయల

మిగతా 2 లో

ప్రభాత
jayabheridaily.com
జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## వరంగల్ లో టెక్స్ టైల్ పార్క్..

వరంగల్ లో ఎవరు గెలిస్తే ఆ ప్రభుత్వం ఏర్పాటు అయితదని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం అయన వరంగల్ ప్రజాఅశిర్వాద సభలో మాట్లాడారు. ఇంతకుముందు వరంగల్ లో మంచినీళ్లకు హరిగొస ఉండేది. ఇప్పుడు మంచినీళ్ల సమస్య లేదు. ఆజంజాహీ మిల్లును గత కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంది. వరంగల్ లో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసాము. రాబోయే రోజుల్లో లక్షన్నర ఉద్యోగాలు వస్తాయని అన్నారు. దుమ్ము ధూళి ఉన్న వరంగల్ ఇప్పుడు అభివృద్ధి చెందింది. హెల్త్ యూనివర్సిటీ కాళోజి పేరుతో ఇక్కడే ఏర్పాటు చేశామని అన్నారు. కుడా అధ్వర్యంలో వరంగల్ మాస్టర్ ప్లాన్ రెడీ అవుతోంది. వరంగల్ అభివృద్ధి మొదలైంది, ఆగేది లేదు. 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కడుతున్నమని అన్నారు. ఆటో రిక్షాలు టాక్స్ లు రద్దు చేసాము. ఆటో డ్రైవర్లకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు రద్దు చేస్తాం. వరంగల్ తూర్పు, పశ్చిమలో బీసీ అభ్యర్థులను నిలబెట్టాము. బీసీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీదేనని అయన అన్నారు.

## విశ్వాస ఘాతకుడు రెడ్యానాయక్

జిల్లా మరిపెడలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ చిన్న ఉ ద్యోగం కోసం సీనియర్ నేత రామసహాయం సురేందర్రెడ్డి వద్దకు వెళ్లిన రెడ్యానాయక్కు సర్పంచ్, సమితి ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, మంత్రి పదవులతో పాటు ఆ యన కూతురుకు కూడా పక్క నియోజకవర్గంలో ఎ మ్మెల్యేను చేస్తే కాంగ్రెస్ గుండెల మీద తన్ని దొరల పంచన చేరడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రెడ్యా కొడుకు బియ్యం దందా, భార్య ఇసుక దందా, కూతురు కమీషన్ల దందా కొనసాగిస్తూ ని యోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ధ్వజమెత్తారు.కేజీ టు పీజీ విద్యావకాశాలు కల్పిస్తున్నట్లు బీఆర్ఎస్ ప్రగల్బాలు పలుకుతున్నప్పటికీ డోర్నకల్ నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల లేకపోవడం రెడ్యా పనితీరుకు అద్దం పడుతోందన్నారు. ఈ ప్రాంత లంబాడీ బిడ్డలు చదువుకుంటే రాజకీయ చైతన్యంతో ప్రశ్నిస్తారని గిరిజనులను చదువుకు దూరం చేసేకుట్ర చేశారన్నారు. నాగార్జునసాగర్, కృష్ణనది జలాలు నియోజకవర్గం పక్క నుంచే వెళ్తున్నప్పటికి ఆ జలాలను ఇటు మళ్లించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. జలాలు మళ్లించి ఉంటే పాతికేళ్ల కిందటే డోర్నకల్ నియోజకవర్గమంతా సస్యశ్యామలం అయ్యేదన్నారు.కేసీఆర్ కుటుంబం దారిలోనే రెడ్యానాయక్ కుటుంబం కమీషన్ల దందా కొనసాగిస్తోందని రేవంత్రెడ్డి ఆరోపించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. పదేళ్లుగా ప్రజల మధ్యనే పోరాటం కొనసాగిస్తున్న డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్కు 25 వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ అల్లుడు మంత్రి హరీష్రావు నోటి దురుసుతోనే రాష్ట్ర ప్రజానీకానికి అందాల్సిన రూ.5 వేల కోట్లపై చిలుకు రైతుబంధు నగదు రైతాంగానికి అందకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు.

## ధన ప్రవాహంలోనూ..

చుట్టూ తిరుగుతోంది. తెలంగాణ ఎన్నికలు.. భారతదేశ ఎన్నికల చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా మారి కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నాయి. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ కృష్ణనగర్లో సోదాలు నిర్వహించిన ఎలక్షన్ టీమ్.. భారీగా నగదును సీజ్ చేసింది. ఓ ఇంటి తలుపులు పగులగొట్టి, రూ. 2 కోట్ల 18 లక్షల 90 వేల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డబ్బు ఎవరిది..? ఎందుకోసం తీసుకువచ్చారు అన్న దానిపై విచారణ చేపట్టారు.హైదరాబాద్లోని హిమాయత్ నగర్ డివిజన్లో స్థానికులకు డబ్బులు పంచుతున్న ఓ వ్యక్తి నుండి రూ. 3 లక్షల 50 వేలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డబ్బును ఎవరు పంచమన్నారు? ఎక్కడి నుండి తీసుకొచ్చారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నారాయణ పేట జిల్లా కోటకొండలో డబ్బుల సంచులతో వెళ్తున్న పలువురు నేతలను అడ్డుకున్నారు గ్రామస్తులు. నగదుతో దొరికిన నేతలను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో పలువురు నేతలు కారులో తప్పించుకున్నారని చెబుతున్నారు గ్రామస్తులు.తెలంగాణ అనేక అంశాల్లో దేశానికే తలమానికంగా నిలిచింది. చాలా రంగాల్లో నెంబర్ వన్గా ఎదిగింది. ఇప్పుడు ఎన్నికల ఖర్చు విషయంలో కూడా తెలంగాణ దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం అయిందంటున్నారు విశ్లేషకులు. ఈ ఎన్నికల్లో ధన ప్రవాహమే అందుకు సాక్ష్యం అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు పోలీసులకు పట్టుబడ్డ నగదు, నగల విలువ 709 కోట్ల రూపాయలకు పైమాటే. ఇక అధికారులకు పట్టుబడకుండా ఎంతమొత్తం తరలిందో అంచనా కూడా వేయలేమంటున్నారు. ఇక ప్రచారం గడువు ముగిసిన తర్వాత ప్రలోభాల పర్వం పీక్కు చేరే అవకాశం ఉంది. దీంతో ఇంక ఎంతమొత్తం నగదు పట్టుబడుతుందో చూడాలి..!

---



## ఇక నోటు తో ప్రచారం

✍ జయభేరి, ఖమ్మం :

ఖమ్మం జిల్లాలో 10 నియోజక వర్గాల ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రచారం ముగియడంతో ఓట్ల వేట్లలో నోట్లు పంచేందుకు నేతలు సిద్ధమవుతున్నారు. పది నియోజక వర్గాల్లో ఎన్నికల భరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యాన్ని తెల్చనున్నారు. ప్రచారం ముగియడతో ఓట్ల వేటలో తేరవెనుక తాయిలాలకు తెర తెర లేపారు. ఖమ్మం జిల్లాలో పది నియోజక వర్గాల్లో 250 మంది అభ్యర్ధులు గెలుపు కోసం ఓటర్ మహాశయుడిని ప్రసన్నం చేసుకునేందుకు తెర వెనక తాయిలాల కు తెర తీసారు. ఒక్కో నియోజక వర్గంలో ఒక్కో రేటుకు అభ్యర్ధులు తెర లేపారు. పాలేరులో ఇప్పటికే ఓటుకు 4 వేల ధర పలుకుతుంది. ఎస్సీ నియోజక వర్గంలో 5 వేలకు ధర పలికే పరిస్థితి కి దారులు పడుతున్నాయి. తాజా ఎమ్మెల్యేలు కోటాను కోట్ల రూపాయిలు వెచ్చించైన పదవిని నిలబెట్టుకునేందుకు తాపత్రయడుతుంటే పదవి అందిపుచ్చుకోవాలని కొత్తగా పోటీ చేస్తున్నవారు సైతం ఆస్తులు పుస్తేలు అమ్మైనా అందులో సగం అయినా ఇస్తామని ఓటర్ ను ఆకట్టుకొనే పనిలో పడ్డారు.

ఉమ్మడి జిల్లాలో ప్రధాన పార్టీ లైన కాంగ్రెస్,బిఆర్ఎస్.బిజెపి.జనసేన వామపక్షాల మధ్య ముక్కోణపు పోటి నెలకొనడంతో ఓట్ల కొనుగోలుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.గెలుపు పై ధీమాతో ఉన్న అభ్యర్ధులు ఖర్చుకు వెనకాడకుండా మందుకు వేళ్తున్నారు. పోలింగ్ సమయం మరి కొద్ది గంటలే ఉండటంతో ఓటర్లను ప్రసన్న చేసుకునే పనిలో పడ్డారు. కుల సంఘాలు మహిళా సంఘాలను మచ్చిక చేసుకొని ముకుమ్మడిగా ఓట్ల కొనుగోలుకు నోట్ల నజరాన తో సంసిద్ధమయ్యారు. అధికారులు ఏంత నిఘా పెట్టిన అనువైన దారుల్లో ఓటర్లను ప్రలోభ పెట్టె పనిలో మునిగి తెలుతున్నారు. జనరల్ నియోజక వర్గాల రికార్డ్ ను బద్దలు చేసే డబ్బు పంపంణీకి దారులు పడ్డాయి.పది నియోజక వర్గాల్లో ఏడు నియోజక వర్గాలు రిజర్వుడు నియోజక వర్గాలే అయినా .ఓ ఎస్టీ నియోజక వర్గం పినపాక. ఎస్సీ నియోజక వర్గం సత్తుపల్లిలో ఓటు రేటు నాలుగు ఐదు వేలు పలుకుతుందన్న వార్తలు గుప్పుమంటున్నాయి. డబ్బు కోసం ఓటర్లు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు.

# సమయం లేదు మిత్రమా..

# మాటలకు తాళాలు పడ్డాయి.. కరెన్సీ కట్టలు నోర్లు తెరిచాయి

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు మంచి కిక్కించే విధంగా ప్రచారాలు ఆర్భాటాలు హంగులు వాటన్నింటికీ సెలవు పలికాయ్.. విద్యార్థులు పరీక్ష రాసినట్టుగానే ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్ పొందిన నేతలు తమ పరీక్షలు తాము రాసి తమ భవితవ్యం ఏంటో తెలుసుకునే దిశగా పావులు కలుపుతున్నారు. ఈ సందర్భంగా జయభేరి అక్షరం సాక్షిగా వచ్చి నిజాలను కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ కథనం ఒకసారి చదవండి....**




✍ జయభేరి, హైదరాబాద్ :

119 నియోజకవర్గాల్లో 2290 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకునే ప్రయత్నంలో ఎన్ని రోజులు చేయని ప్రయత్నం లేదు.. ఏకంగా భారత ప్రధానమంత్రి వరుస మీటింగ్లతో రోడ్డు సేవలతో భాగ్యనగరాన్ని పూర్తిగా జల్లెడ పట్టేశారు... ఒక ప్రధాని అయిన అంటే కాదు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బిజెపి హోం శాఖ మంత్రి అమిత్ షా కేంద్ర రాష్ట్ర నాయకులతోపాటు వివిధ హోదాలో ఉన్న బిజెపి శ్రేణులంతా తెలంగాణలో ప్రచారాన్ని పూర్తిగా కొనసాగించారు... ఇక కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ వీరితోపాటు ఏఐసిసి అధ్యక్షుడు గారికి కర్ణాటక ముఖ్యమంత్రి ఇలా జాతీయస్థాయిలో ఉన్న పెద్ద పెద్ద నాయకులు తెలంగాణ రాష్ట్రంలో తమ పార్టీని అభివృద్ధిలోకి తీసుకురావాలని విజయ పదంలో నడిపించాలని అహర్నిశలు కృషిచేసి కర్ణాటకలో విజయ డంకా మోగించినట్టుగానే తెలంగాణలోనూ కాంగ్రెస్ జెండా ఎగరేయాలని బాగానే ప్రయత్నం చేశారు. ఇక రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏకంగా రోజుకు మూడు నాలుగు మీటింగ్లతో తెలంగాణ ప్రజానీకాన్ని మల్లొకసారి ఉద్యమ కాలువనాటి గురుతులను నెమరు వేసుకుంటూ కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ చీకటి రోజులే కదా మన తెలంగాణలో ఢిల్లీ కాకులు వచ్చి ఇక్కడ వాగుతాయట అని ఘాటుగా వ్యాఖ్యలు చేస్తూ రేవంత్ రెడ్డి పై ఘాటు విమర్శలు చేశాడు... చిప్పకూడు తిన్న సిగ్గు రాలేదు అని ఘాటు వ్యాఖ్యలు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తానేన్ తక్కువ కాదు అన్నట్టుగా బక్కోడు బకాసురుడు అంటూ రేవంత్ రెడ్డి విమర్శలు చేసిన సంగతి మనందరికీ విధితమే... ఇక బిజెపి పార్టీ ఏకంగా అధికార పార్టీపై నీళ్లు నిధులు నియామకాలు అని చెప్పి అధికారాన్ని దక్కించుకున్న బిఆర్ఎస్ పార్టీ కన్నీళ్లు మోసాలు అవినీతి ఈ మూడు తెలంగాణ ప్రజలకు నిరుద్యోగతను అందించాలని సాక్షాత్ భారత ప్రధాని ఘాటు విమర్శలు చేశారు... మొత్తానికి చూసుకుంటే అన్ని రాజకీయ పార్టీల విమర్శనాస్త్రాలు మాటలు తూటాల పేలాయి...

**ఇన్ని రోజుల ప్రచార పరివానికి ఇక తెరపడిపోయింది మిగిలింది ఇవ్వాళ ఒక్కరోజే... ఇప్పుడే అసలు రాజకీయం మొదలవుతుంది... సిగ్గులేని నేతలు బుద్ధిలేని జనాలకి ధనాశను చూపిస్తూ పేరాశను కలిగిస్తూ ఓటుకు ఇంత అనే పేరు సారాలకు ఈరోజు రాత్రి ధర పలకనుంది... 75 ఏళ్ల స్వతంత్ర భారతా వనిలో అక్షరం నేర్వని అక్షరం నేర్చిన బుద్ధి గల జీవులు సైతం కరెన్సీ నోటుకు కక్కుర్తి పడిపోవాల్సిందే.. ఆనాడే అంబేద్కర్ ని ఓటు హక్కు వచ్చిన తరువాత ఒక జర్నలిస్టు అంబేద్కర్ ని ప్రజలకు ఓటు హక్కు వచ్చింది కదా వాళ్లు బుద్ధిలేని వాళ్లు చదువు లేని వాళ్ళు అంటరాని వాళ్ళు దళితులు దౌర్భాగ్యులు దరిద్రులు వారికి ఆకలి ఎక్కువ అలాంటి వారికి విలువైన ఓటు హక్కు నీవు కల్పించావు వారు దానిని అమ్ముకుంటారు అని అడిగిన ప్రశ్నకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన జవాబులు చూస్తే ఈనాటికీ అది సజీవంగానే ఉంటుంది... నా ప్రజలు నీవన్నట్టు అలాంటి వారే కనీసం ఆ ఒక్క రోజైనా ఓటు హక్కును అమ్ముకొని కడుపు నిండా భోజనం చేస్తారు అని తన ఆశాభావాన్ని వ్యక్తం చేసిన భీమ్రావు అంబేద్కర్ పలికిన మాట ఇప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ ఈ జాతుల్లో వెనుకబడిన జాతుల్లో ఇంకా కరెన్సీ కట్టలపై మోజు తగ్గలేదు ఓటు అంటే అమ్ముకునే వస్తువుగా హీనంగా మార్కెట్లో కాస్టీగా అమ్ముడుపోయే వస్తువుగా ఓటు హక్కు ధర పలుకుతూనే ఉంది... ఆనాటి నుంచి ఈనాటి వరకు రిజర్వేషన్ల పర్వాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్న ఆధిపత్య కులాల్లోనూ కరెన్సీలకు కట్టుబడి నాయకులుగా చలామణి అవుతూ నోట్ల కట్టలను వెదజల్లుతున్నారు... ప్రచార పర్వం ముగిసిన తరువాత ఈరోజు రాత్రి నుండే ప్రజల నోళ్లకు నాయకుల మాటలకు మూతలు పడిపోయి కరెన్సీ కట్టలు, కట్టలు తెంచుకొని ప్రవహిస్తాయి...**

**ఇక రాజకీయ నాయకుల ప్రచారానికి తెరపడడంతో ఇవ్వాల రాత్రి ఎక్కడో వాళ్ళ ఇంట్లో మూలన దాగిన కరెన్సీ కట్టలకు రెక్కలు వచ్చి కుప్పలు కుప్పలుగా కట్టలు కట్టలుగా బస్తాల్లో నుంచి బీరువాలో నుంచి బయటికి వచ్చి ఓటర్లను రాబట్టుకుంటాయి...**

ఇక్కడే మనం ఆలోచించాలి సమయం లేదు మిత్రమా ఈ సమయం దాటితే మరొక ఐదేళ్లు నువ్వు బానిస బతుకుల్లోకి వెళ్లాల్సిందే... ఆయా రాజకీయ నాయకులు చేసే సోషల్ మీడియా ప్రకటనలు చూస్తేనే ఒళ్ళు మండిపోతుంది... మంచోళ్ళు ఎవరో ముంచేటోళ్లు ఎవరో మార్పు రావాలి సాధికారత కోసం అంటూ పెద్ద పెద్ద పదాలను వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసం నటీనటులను జీవింప చేస్తూ సోషల్ మీడియా ఇవ్వాల వేదికగా మారిపోయింది... ఇంకొక్క అడుగు ముందుకేసి ఫలానా పార్టీ నాయకుడికి వత్తాసు పలుకుతూ పూర్తిగా ఆ నాయకుడికి సంబంధించిన విషయాలను బోధిస్తే సరి. అలా కాకుండా అధికార పార్టీపై మరొక పార్టీపై ఆరోపణలు హద్దులు లేకుండా సిగ్గు లజ్జ మర్యాద మంచి అన్ని మరిచి చేసే ప్రకటనలు సామాన్య బడుగు బలహీన వర్గాల ప్రజలను అయోమయంలో పడేస్తున్నాయి...

**ఇకనైనా పది సంవత్సరాల తెలంగాణ చరిత్రలో మరొక్కసారి ప్రజలకు పరీక్ష కానుంది నవంబర్ 30 వ తేదీ... తెలంగాణ రాష్ట్రంలో**



...✍ కడారి శ్రీనివాస్
సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

అలా అడుగుతున్నప్పుడు సామాన్య బీద బడుగు బలహీన వర్గాల ప్రజలకు వేయలేం కాదు కూడదు అని చెప్పలేరు ఎందుకంటే అది వాళ్ళ బలహీనత... ఆర్థిక భారం బరువు దారిద్రం పేదరికం ఇవన్నీ వారి చుట్టూ వెంటాడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థి నమ్ముకున్న పెంచుకున్న కుంట నక్కలు అసలు రాజకీయానికి తెర లేపుతాయి... ఇలాంటి సందర్భంలోనే బడుగు బలహీన వర్గం ఏదైనా సరే చదువుకున్న వారు చదువుకోలేని వారైనా నూతనంగా ఓటు వచ్చిన



500 రూపాయల నోట్లు పెల పెల లాడుతు అరచేతుల్లో మారుతూ ఉంటాయి... ఎప్పుడు లేని సంఘాలు ఏకమై మా జట్టుకు ఎంత ఇస్తారు అని వాదోపవాదాలకు వేదిక అవుతుంది!? మా కుల సంఘానికి ఏం చేస్తారు? మా దగ్గర ఎన్ని ఓట్లు ఉన్నాయి మాకు ఏమిస్తారు? ఇలా సిగ్గు లేకుండా బిచ్చం ఎత్తుకునే ఓటర్లను చూస్తే రాజ్యాంగం సిగ్గుతో తలదించుకోవాల్సిందే... అక్షరాల్లో రాయలేని పనులకు కూడా ఈ రాజకీయ నాయకులు ఆశ చూపే తాయిలాలకు బానిసలు అవుతున్న బడుగు బలహీన వర్గాల ఆకలి ముందు ఓటు హక్కు హీనమైపోతుంది... నా దేశమా సిగ్గుపడు బానిస బతుకుల కింద స్వేచ్ఛ వాయువుల కోసం పోరాటం చేసి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన ఆనాటి దేశ స్వాతంత్ర సమరయోధుల నుండి నేడు రాష్ట్ర సాధనలో 69 నుండి అసువులు బాసిన అమర జీవుల సాక్షిగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు వదిలిన త్యాగధనుల సాక్షిగా తెలంగాణ తలవంచి కన్నీరు కారుస్తూ నయ వంచికల చేతిలో బంధిన అయిపోతున్న అంటూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మారుస్తున్న ఆయా రాజకీయ పార్టీల నేతలను చూస్తూ ప్రజల వైపు దీనంగా మరొక్క ఐదు ఏళ్ల వరకు ఆచితూచి అడుగేయండి అని రెండు చేతులెత్తి నమస్కరిస్తుంది... ఓ నా తెలంగాణ సమాజమా ఒక్కసారి ఆలోచించు...నాయకుడెవరో గుర్తించు.

**అధికార పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీల ప్రచారం తెరపడడంతో ఇవాళ రాత్రి నుంచి కొనసాగే పర్వం అసలైంది... ఇక్కడే క్రాస్ ఓటింగ్ పడే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి... ఎందుకంటే అదంతా కరెన్సీ మహిమ... రాత్రికి రాత్రి నిర్ణయాలు జరిగిపోతాయి... రాత్రికి రాత్రి ఓట్లు ఇలా వచ్చి అలా పడిపోతాయి... డబ్బులు తీసుకుంటే నమ్మకంగా ఓటు వేస్తారు అనే ఉద్దేశంతో రాజకీయ నేతల మధ్య లాలూచీపడే గల్లి నేతలను చూస్తే సిగ్గుపడాలో ఏడ్వాలో బుద్ధి చెప్పాలో కొట్టాలో తిట్టాలో అర్థం కాదు... చార్జీకి డబ్బులు ఇస్తాం మీ ఖర్చులకు డబ్బులు ఇస్తాం మందు పెడతాం బిర్యానీ పెడతాం మీకు ఏ సమస్య ఉన్న తీరుస్తాం అని నాయకుడు చెప్పడు ఎమ్మెల్యే అభ్యర్థి కింద ఏ తోక లీడర్ మన ఇంటి దగ్గరకొచ్చి మన ఆయువు పట్ల మీద దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తాడు...**

దాదాపు పది లక్షల పైగా ఓటర్లు ఈసారి తెలంగాణ రాష్ట్రంలో ఓటు వేసే నేపథ్యంలో ఒక్కసారి ఆలోచించి అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.. మీకు ఏ నాయకుడు నచ్చకపోతే నోటా అనే ఒక ఆయుధం ఉంటుంది దానికి ఓటు వేసి మీ నిరసనను తెలపండి... అంతేకానీ వాడు పోతే వీడు వీడు పోతే అమ్మ మొగుడు అని వచ్చే ఏ నాయకుడిని నమ్మకండి.. విజ్ఞతతో మీ భవిష్యత్తు మీ పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే ప్రభుత్వానికి మీ ఓటు వేసి మీ భవిష్యత్తును మీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకునే సరైన నిర్ణయాన్ని తీసుకునే అవకాశం నవంబర్ 30వ తేదీ ఒక్కరోజే.... ఒక్క క్షణం ఓటు వేసే ముందు ఐదు సంవత్సరాలమే భవిష్యత్తును ఒక్కసారి ఆలోచించుకోండి ఇదే సమయం మిత్రమా ఇప్పుడు కాదంటే మరొక ఐదు సంవత్సరాల వరకు నీ బతుకును నీ తలరతను ఎవ్వరూ మార్చలేరు... ఏం చేస్తాం మా ఖర్మ విధిని ఎవరు మార్చలేరు అంటూ శుద్ధ పూస నీతి వాక్యాలు ఇకనైనా మానేద్దాం... మనిషిలా ఆలోచిద్దాం మనిషిగా జీవిద్దాం... అనుబంధాలను ఇక్కడ తీసుకురావద్దు బంధాలకు ఇక్కడ తావు లేదు కేవలం మన భుజాల మీద ఉంది ఐదేళ్ల మీ భవిష్యత్తు మీ పిల్లల భవిష్యత్తు మాత్రమే... తస్మాత్ జాగ్రత్త సమయము లేదు మిత్రమా ఇదే నవంబర్ 30 చెప్పే విలువైన సారాంశం.. ఈ కథనం...

# అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని హామీ



✍ జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లూ తిరుగుతూ స్థానికులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, చేయబోయే పనులను వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల ఇంఛార్జి, TSEWIDC ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా 6 వేల బైక్ లతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచారానికి చివరిరోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏఎస్ రావు నగర్ నుంచి మొదలైన ర్యాలీ ఈసిఐఎల్, కాప్రా, మీర్పేట్ హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్ వరకు సాగింది. ఈ భారీ బైక్ ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది. ఉప్పల్ నియోజకవర్గం రహదారులన్నీ బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయం అయ్యాయి, జై తెలంగాణ జై కేసీఆర్ కారు గుర్తుకు మన ఓటు నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ పార్టీ పాటలతో డిజె సౌండ్ లో పార్టీ శ్రేణులు అంతా కూడా డాన్సులతో సందడి చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని, పిలుపు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని,



ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. గెలిచిన తర్వాత మీ అందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకుంటానని నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి లక్ష్మారెడ్డి మాట్లాడారు. టికెట్ అనౌన్స్మెంట్ అయినా రోజు నుండి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరో మూడు రోజులు అదే స్ఫూర్తితో పోలింగ్ రోజు చివరి ఓటు కూడా పడేంతవరకు పార్టీ శ్రేణులంతా కూడా బీఆర్ఎస్ సైనికులై గులాబీ దళం గుబాళింపు ఉప్పల్ నియోజకవర్గం అంతా వ్యాపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సమన్వయంతో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఎంబిసి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో కొత్త నాటకం

- ఓటమి భయంతో వజ్రాష్ యాదవ్ పై బురద జల్లుతున్నారు

✍ జయభేరి, మేడిపల్లి,

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ ప్రజలను పై వ్యాఖ్యలు చేశాడని బి ఆర్ ఎస్ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు రాములు,కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, కొత్త దుర్గమ్మ,దాన గళ్ళ యాదగిరి తదితరులు పాల్గొని మీడియాతో మాట్లాడుతూ.. 14వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి బిజెపిలో గెలిచి, బోడుప్పల్ వర్ఫ్బోర్డ్ సమస్యను మంత్రి మల్లారెడ్డి తీర్చాడని, ప్రజలు నిశ్చింతగా తమ ఇండ్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని మాయమాటలు చెప్పి బిఆర్ఎస్ లో చేరిన సందర్భాన్ని వివరిస్తూ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ అతను మోసం చేసి సంపాదించిన ఇండ్లను కూల్చివేస్తాం అని చేసిన వీడియోలను ఓటమి భయంతో ఎడిట్ చేసి స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలలో



భయభ్రాంతులను సృష్టిస్తున్నారని, బోడుప్పల్ ప్రజలందరూ అన్నదమ్ములుగా ఆత్మీయులుగా అందరు కలిసి ఉంటారని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు పెరుగుతుండడం, ఓటమి భయంతో టిఆర్ఎస్ నాయకులు కొత్త నాటకానికి తెరతీసిందని, మేడ్చల్ ప్రజల సంపూర్ణ మద్దతు తోటకూర వజ్రేష్ యాదవ్ ఉంటుందని, నిజంగా మల్లారెడ్డి అభివృద్ధి చేసుంటే చేసిన అభివృద్ధి పనులను బోడుప్పల్ ప్రజలకు వివరించాలని, అంతే తప్ప ఇలాంటి కుటిల రాజకీయాలు, చేయడం సబబు కాదని, తమ కళాశాల ఉద్యోగులతో విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ కుట్ర చేస్తూ ప్రతిరోజు లక్షలాది రూపాయలు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం ప్రజలందరూ గమనిస్తున్నారని లక్ష ఓట్ల మెజార్టీతో తోటకూర వజ్రేష్ యాదవ్ విజయం ఖాయమని పలువురు కాంగ్రెస్ నాయకులు మీడియాతో అన్నారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వజ్రేష్ యాదవ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

✍ జయభేరి, మేడిపల్లి, :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఇండ్లు కూల్చివేస్తాం అని చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు,కో ఆప్షన్స్ సభ్యులు స్థానిక నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. తోటకూర వజ్రేష్ యాదవ్ ఎన్నికలు జరగకముందే బోడుప్పల్లో నివాసముండే ఇండ్లు కులుస్తామని చేసిన వ్యాఖ్యలతో బోడుప్పల్ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వల్లనే బోడుప్పల్ గ్రామ పంచాయతీ స్థాయి నుండి అభివృద్ధి చెందుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడే స్థాయికి ఎదిగిందన్న విషయం గుర్తుంచుకోవాలని,ఎన్నికలలో ఎంతసేపు స్థానిక నాయకుడు అంటూ ప్రచారం చేసుకుంటున్నా వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని పలువురు డిమాండ్ చేశారు.అదేవిధంగా స్థానిక మేయర్ సామల బుచ్చిరెడ్డి పట్ల, మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి పట్ల కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తు



న్నారని, తన సొంత మామ కోసం ప్రచారం చేయడం తప్ప అని సూటిగా ప్రశ్నించారు. ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఒక హోటల్ గదిలో ఉన్న మహిళను చూడకుండా అసభ్యపదజాలంతో ప్రీతి రెడ్డిని దూషించడం హేయమాలిన చర్యా అని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎవరి ప్రచారం వారు చేసుకుంటే మంచిదని కాంగ్రెస్ నాయకులు ఇది గమనించి మెసులుకోవాలని ప్రజల తీర్పును ఎవరైనా అంగీకరించాల్సిందేనని అన్నారు.

## పథకాలకు.. ఫించన్లకు లేఖ

✍ జయభేరి, అనంతపురం, నవంబర్ 28:

తాము సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినట్లు వైసిపి సర్కార్ చెబుతోంది. ఇందులో ఎవరికీ సందేహం లేదు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మాత్రం జగన్మోహన్ రెడ్డిది. కానీ అది ఎంతవరకు? అభివృద్ధి చేపట్టకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం భావ్యమా? కచ్చితంగా అది విఫల ప్రయత్నంగానే మిగులుతుంది. సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపడితేనే ఆ ఫలాలు ప్రజలు అనుభవించేది. అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే ప్రభుత్వంగా గుర్తించబడుతుంది. అయితే ఏపీలో దురదృష్టవశాత్తు గత నాలుగున్నర సంవత్సరాలుగా అభివృద్ధి జాడ లేకపోయింది. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా.. అభివృద్ధి ఫలాలేవి కనిపించకపోవడం లోటుగా మారింది.ప్రజలు ఎంతో నమ్మకంగా ఓటు వేశారు. అంతకుమించి సంక్షేమాన్ని అమలు చేశామని వైసిపి పాలకులు చెబుతున్నారు. ప్రజలు మాత్రం సంక్షేమంతో సరిపెట్టడం లేదు. అంతటితో సంతృప్తి చెందడం లేదు. అభివృద్ధి కావాలని బలంగా కోరుకుంటున్నారు. ఇది వైసీపీ ప్రజాప్రతినిధులకు ఇబ్బందిగా మారింది. ప్రజలకు ఏం చెప్పాలో తెలియక.. ఏదేదో వ్యాఖ్యలు చేస్తున్నారు. అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు. తాము ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు, నాయకులమని మరిచిపోయి వ్యవహరిస్తున్నారు.పింఛన్లు ఆపేస్తే రోడ్లు వేయవచ్చు అంటూ ఒకరు...ఒక్క పథకం నిలిపివేస్తే రాష్ట్రంలోని వేల కిలోమీటర్ల రోడ్డు వేయొచ్చు అంటూ మరొకరు.. రోడ్ల కోసం జగన్ పాలనను వదులుకుంటే అది మీకే నష్టమని ఇంకొకరు.. రకరకాలుగా వ్యాఖ్యలు చేస్తూ ప్రజలకు అడ్డంగా బుక్ అవుతున్నారు. నవ్వుల పాలవుతున్నారు. సీనియర్ మంత్రి ధర్మాన ప్రసాదరావు రోడ్లేస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయా అని ప్రశ్నించారు. ఒక నియోజకవర్గానికి ప్రతి నెల రూ.15 కోట్ల రూపాయలు పింఛన్ల రూపంలో వెళుతున్నాయని.. రోడ్లు వేయాలంటే ఒక్క నెల పింఛన్ వదులుకోవాలని మరో ఎమ్మెల్యే సలహా ఇస్తున్నారు. మాజీ మంత్రి కొడాలి నాని అయితే మరో విశ్లేషణ చేశారు. ఒక్క పథకం నిలిపివేస్తే చాలు మొత్తం రహదారులు అద్దాల్లా మెరిసిపోతాయని చెప్పుకొచ్చారు.ఎక్కడైనా అభివృద్ధికి రవాణాయే ప్రధాన మార్గం. రవాణా వసతులు మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యం. మొన్నటి వరకు వైసిపి నేతలు ఇదే విషయాన్ని చెప్పుకొచ్చారు. ఇప్పుడేమో రహదారులు అవసరమా అన్నట్టు మాట్లాడుతున్నారు. వైసీపీ నేతల స్పందనపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. నెటిజెన్లు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అయినా సరే వారు వెనక్కి తగ్గడం లేదు. ప్రజల్లోకి బలమైన స్లోగన్ పంపించాలన్న ప్రయత్నంలో భాగంగానే ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. చివరకు రోడ్ లేస్తే పథకాలు ఆగిపోతాయన్న రేంజ్ లో ఎమోషనల్ బ్లాక్ మెయిల్ కు దిగుతున్నారు. ఇదంతా తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలా? ఐ ప్యాక్ సూచనలా? అన్నది తెలియాల్సి ఉంది.

## అప్సర్ పాషా ను అభినందించిన మోడీ

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 28

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా ఎయిర్పోర్టులో తెలంగాణ బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా ను అభినందించారు. ఈసారి ఎన్నికలలో మైనార్టీ మోర్చా నిర్వహించిన పాత్ర ను ఆయన అభినందించారు. అంతేకాకుండా మునుముందు ముస్లింల కొరకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ముందు ముందు రాబోయే రోజులలో పసుమందా ముస్లింలు అందరూ అభివృద్ధి సంక్షేమ పథకాలను పొందుతారని ఆయన సూచించారు.

## జగన్ మరోసారి సీఎం కావడం ఖాయం

✍ జయభేరి, రాజమండ్రి

టీడీపీపై సెటైర్లు వేశారు వైసీపీ ఎంపీ భరత్. టీడీపీ పవన్ కళ్యాణ్ ను నమ్ముకుందని అన్నారు. లోకేష్ ఎందుకు పాదయాత్ర చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. జగన్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తో ఆగిపోయిన యువగళం పాదయాత్రను నారా లోకేష్ తిరిగి చేపట్టారు. ఏపీలో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు.. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిపేందుకు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రపై వైసీపీ రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ సెటైర్లు వేశారు.

## డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడలు

✍ జయభేరి, ఒంగోలు:

ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడంతోపాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఆందులో భాగంగా ఆడుదాం ఆంధ్రా పేరుతో తొలిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ప్రకాశం కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.తన చాంబర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూక్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. డిసెంబరు 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.15 సంవత్సరాలు వయస్సుపైబడి పురుషులు, మహిళలు పోటీలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. పోటీలో పాల్గొనేవారు నేరుగా సచివాలయాలలో గాని 1902కి కాల్ చేసి నమోదు చేసుకోవాలన్నారు. డిసెంబరు 15 నుంచి జనవరి 1వ తేదీ వరకు సచివాలయాల స్థాయిలో రెండు వారాలు, మండల స్థాయిలో, జనవరి 16 నుంచి నియోజకవర్గ స్థాయిలో, 22వ తేదీ నుంచి జిల్లా స్థాయిలో, 29 నుంచి రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయి. స్త్రీ, పురుషులకు వేర్వేరుగా జరుగుతాయని కలెక్టర్ వివరించారు.

## నగర వనం పనులు వేగవంతం

✍ జయభేరి, నెల్లూరు :

నెల్లూరు నగర శివార్లలోని కొత్తూరులో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నగర వనం పనులను అటవీశాఖ వేగవంతం చేసింది.పనులను వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి పరిశీలించారు.ప్రస్తుతం 90 శాతం పట్టణ అటవీ నిర్మాణం పూర్తయిందని, రాబోయే వారాల్లో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. కొత్తూరు ప్రాంతాన్ని ఆనుకుని 145 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అర్బన్ ఫారెస్ట్ స్థానిక నివాసితులకు ఇంటికి సమీపంలో పచ్చని వినోద స్థలాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని,ఇది వాకింగ్ ట్రాక్, రెస్టారెంట్, చిల్డ్రన్స్ పార్క్, మ్యూజికల్ ఫౌంటెన్, ఓపెన్ థియేటర్ మరియు మరెన్నో పచ్చదనం విభిన్న వృక్షజాలం మధ్య ఉంటుందని తెలిపారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి




## కాంగ్రెస్ బైక్ ర్యాలీ

✍ జయభేరి, నవంబర్28:-

ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నేతలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు భరత్ సింగ్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు,10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని వారు ధీమా వ్యక్తంచేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దేవర శెట్టి రాజు, రాంచందర్ యాదవ్ పాల్గొన్నారు.






## రాబోయేది మళ్ళీ బీఆర్ఎస్ సర్కారే

✍ జయభేరి, నవంబర్ 28:-

మేడ్చల్ జిల్లా తుంకుంటలో బీఆర్ఎస్ నేతలు బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి, కౌన్సిలర్లు హరిబాబు, సురేష్, నర్సింగ్ రావు, రాజు యాదవ్,మాజీ ఎంపీపీలు నాలిక యాదగిరి, చంద్రశేఖర్ యాదవ్,మాజీ సర్పంచులు గోల్డ్ శ్రీనివాస్,రవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిత్య శ్రామికుని వలె పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించి మరిన్ని సంక్షేమ పథకాలను పొందాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మేడ్చల్ ఎమ్మెల్యే గా మల్లరెడ్డి మరోసారి గెలుపొందడం ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. నియోజకవర్గ ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని వారు తెలిపారు.



## అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ కృష్ణ ను గెలిపించాలి

### గ్రామాలలో ప్రచారం ముమ్మరం

✍ జయభేరి, నాగర్ కర్నూల్ :

అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వల్లభపుర్, మనజిపెట్, రాంపూర్, గ్రామల లో కాంగ్రెస్ పార్టీ ప్రాచరం ముమ్మరంగా చేశారు. గ్రామం లో ముమ్మరంగా ప్రచారం లో భాగంగా డాన్సు లతో, అంగరంగ వైభవంగా వాడ వాడ ల లో కాంగ్రెస్ పార్టీ ప్రచ్చారం చేశారు.మహిళలు,యవకులు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ భగవంత్, ఉప్ప సర్పంచ్ ధర్మ రెడ్డి, మాజీ ఉప్ప సర్పంచ్ కళ కారుడు లింగస్వమీ, వీరారావు, ప్రభాకర్, తిరుపతయ్య , కురుమయ్, యాదగిరి, చంద్రయ్య, తది తరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పై నమ్మకం పోయింది

✍ జయభేరి, నిజామాబాద్ :

అభ్యర్థులు బాండ్ పేపర్లు రాసిస్తున్నారంటే కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పోయిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మంగళవారం ఆమె నిజామాబాద్ లో మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో మహిళలకు ఇంత వరకు 2 వేలు ఇవ్వలేదు. యువజన భృతి అమలుకావడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ వస్తే కర్ణాటక పరిస్థితులే వుంటాయని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నిరుద్యోగం ఎక్కువ. కాంగ్రెస్ కేవలం 5 మెడికల్ కాలేజీలు తెస్తే, కేసీఆర్ పాలనలో 24 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని ఆమె అన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

✍ జయభేరి, నవంబర్ 28 :-

జిల్లా వ్యాప్తంగా వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు చేపట్టాలి, ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ , మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... ఈ నెల 30 న జరిగే పోలింగ్ లో పాల్గొని తొలి ఓటు అనుభూతి పొందాలని అన్నారు. ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని దేశలకంటే యువత ఎక్కువగా ఉన్నారని, రాజకీయ నిర్ణయాధికారం యువతదేనని, చైతన్యవంతులై వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకొనేందుకు పోటోతో ఉన్న ఓటరు కార్డ్ లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డ్ లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలని అన్నారు. ఓటర్ ఎపిక్ కార్డు,ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్ ,బ్యాంక్ /పోస్టఆఫీస్ (ఫోటో తో ఉన్నవి) పాస్ బుక్ లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్ పోర్ట్, పోటో తో ఉన్న పింఛన్ పత్రం,ఉద్యోగులకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం /ప్రభుత్వ సంస్థలు / పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ లు జారీ చేసిన పోటో గుర్తింపు కార్డ్ , దివ్యంగుల గుర్తింపు కార్డ్, చట్ట సభల లో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డ్ లలో ఎదో ఒక గుర్తింపు కార్డ్ ను తీసుకొని పోలింగ్ స్టేషన్ కి వచ్చి ఓటు వేయాలన్నారు.జిల్లాలోని మొత్తం ఓటర్లు,ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై వివరిస్తూ జిల్లాలోని మొత్తం ఓటర్లు(28,19,067) 28 లక్షల 19వేల 067 మంది వారిలో పురుషులు(14,59,629) 14లక్షల 59 వేల 629 మరియు స్త్రీలు (13,59,057) 13 లక్షల 59వేల 057 మంది థర్డ్ జెండర్ 381 మంది అని తెలిపినారు జిల్లా వ్యాప్తంగా 841 లొకేషన్స్ లో పోలింగ్ స్టేషన్స్ 2439 ఉండగా వీటిలో అర్బన్ పోలింగ్ స్టేషన్స్ 2280 రూరల్ పోలీస్ స్టేషన్ 159 ఉన్నాయని తెలిపినారు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా, జిల్లాలో ఐదు నియోజకవర్గాలకు రిటర్నింగ్ ఆఫీసర్స్ నియామకం, 16 విభాగాలకు నోడల్ అధికారులు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పదహారు విభాగాలకు ప్రత్యేకంగా 22 మంది నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల బరిలో 126 మంది అభ్యర్థులు మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిపినారు ,జిల్లాలోని పోలింగ్ మహిళా,దివ్యాంగులు, మోడల్ పోలింగ్, యూత్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాల వివరాలిలా ఉన్నాయి.జిల్లాలో 2439 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది,జిల్లాలోని

### మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్

జిల్లా కలెక్టరేట్లో గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న జీ-36 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ జిల్లాలోని ద్వారా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

18 నుండి 19 సంవత్సరాల ఓటు హక్కు వినియోగించుకునేందుకు యువకులు సంఖ్య 59,213, ఓటింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో లైన్ తెలుసుకోవడానికి క్యూ లైన్ తెలుసుకొనుటకు యాప్ తయారు ద్వారా తెలుసుకోవచ్చును అదే విధంగా పోలింగ్ కేంద్రం తెలుసుకొనుటకు గూగుల్ మ్యాప్ లో చూసుకోవచ్చునన్నారు. ఎపిక్ కార్డు ఉంటే సరి పొదని ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకోనే అవకాశం ఉందన్నారు అందుకు ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో సరి చూసుకోవాలన్నారు.అందుకుక్ ఓటరు హెల్ప్ లైన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోసి సరుచూసు కావాలన్నారు.



ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు మహిళా పోలింగ్ స్టేషన్ల చొప్పున ఐదు నియోజకవర్గాలలో 25 మహిళా పోలింగ్ స్టేషన్లు ఉంటాయని అందులోని పోలింగ్ కేంద్రాలలో పూర్తిగా మహిళా అధికారులు, సిబ్బంది ఉండి ఎన్నికల విధులు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో దివ్యాంగులుకు ఒకటి చొప్పున ఐదు నియోజకవర్గాలకు ఐదు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని... అందులోని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిగా దివ్యాంగులు ఎన్నికల విధులను నిర్వహిస్తారని అదే విధంగా యువత కోసం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని,వాటిల్లో సైతం పూర్తిగా యువకులైన ఎన్నికల అధికారులు,సిబ్బంది పోలింగ్ విధులు నిర్వహిస్తారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.జిల్లాలో మోడల్ పోలింగ్ స్టేషన్ ప్రతి నియోజక వర్గంలో ఐదు చొప్పున 25 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆ పోలింగ్ కేంద్రాల్లో అందంగా ఆకర్షణీయంగా అలంకరించి ఉండేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మహిళలు, దివ్యాంగులు,యువత ఓటు హక్కు తమ బాధ్యతగా భావించి ఓటు వేయాలని,వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలోని పోలింగ్ మహిళా, దివ్యాంగులు, మోడల్ పోలింగ్, యూత్ మేనేజ్డ్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాల వివరాలిలా ఉన్నాయి,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ - 49, 125,350, 360, 459, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ - 560, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 67, 137, 260, 296, 435, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 222.

- మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ - 07, 30, 143, 226, 269, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ - 280, మోడల్ పోలింగ్ కేంద్రాలు - 28,55, 77, 235, 243, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 388.
- కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ - 56, 182, 280, 310, 409, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ - 515, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 36, 144, 305, 398, 437, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 173.+ కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా మేనేజ్డ్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 14, 39, 70, 353, 358, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ - 218, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 13, 173, 271, 352, 407, యూత్ మేనేజ్డ్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 328. + ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ - 40, 137, 193, 238, 361, దివ్యాంగులకు సంబంధించి పోలింగ్ కేంద్రం నెంబర్ - 391, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 68, 135, 234, 291, 362, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ - 210. ఉన్నాయని తెలిపినారు,

### టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050

జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ఇరవై నాలుగు గంటలు పని చేసే విధంగా ప్రత్యేకంగా టోల్ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఓటర్ హెల్ప్లైన్ ఆప్, ECI వెబ్సైట్, టోల్ ఫ్రీ నంబర్ 1950, cVIGIL యాప్, సాక్ష్యం యాప్ ల యొక్క ఉపయోగాలను వివరించారు. పోలింగ్ రోజున వికలాంగులు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. పంపిణీ చేసిన ఓటరు స్లిప్ లు, ఓటర్ గైడ్ బుక్లెట్ల ఉపయోగాలగల గురించి వివరించారు. మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడం కోసం పోలింగ్ కు పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాల పేరు ఉందో లేదో సరి చూసు కావాలని అన్నారు.ఓటర్ హెల్ప్లైన్ APP, ECI వెబ్సైట్, voters.eci.gov.in టోల్ ఫ్రీ నంబర్ 1950ని ఉపయోగించి మీ పోలింగ్ స్టేషన్ పరిశీలించుకోవాలని తెలిపారు.

అన్ని పోలింగ్ కేంద్రాలలో ఇప్పటికే మౌలిక వసతులు కల్పించనైనదని, కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అంగవైకల్యం, అందులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసామని అలాగే బ్రెయిలీ లిపి లో ఉన్న నమూనా బ్యాలెట్ పై ఓటు వినియోగం పై అంధులు, ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని అలాగే వృద్ధులు, అందులకు ఇప్పటికే గుర్తించిన కేంద్రాలలో వీల్ ఛైర్స్ ఏర్పాటు చేసామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. జిల్లావ్యాప్తంగా 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో బ్యాలెట్ యూనిట్లు,6422 కంట్రోల్ యూనిట్లు,3050 వివి ప్యాట్లు,3373 వినియోగిస్తున్నామన్నారు.

### పోలింగ్ సిబ్బంది 12510

మొత్తం 2439 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది 12510, అందులో 2880 మంది పీవోలు, 2860 మంది ఏపీవో లు, 6570 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. మైక్రో అబ్జర్వర్ లు 200 మంది ఎన్నికల విధులను నిర్వహించడానికి సిద్దముగా వున్నారు అని తెలిపినారు .

### హోం ఓటింగ్

హోం ఓటింగ్ 1007 మంది ఓటింగ్ చేశారన్నారు.80 సంవత్సరాల పైబడిన వారు 668 మంది పిడబ్ల్యుడి ఓటర్స్ 339, మంది ఉన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ల

ఎన్నికలవిధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివిధ కారణాలతో తమ ఓటును వినియోగించు కోలేని సిబ్బందికి ఓటు వేసు కునే అవకాశం పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ గౌతమ్ తెలిపారు పోలింగ్ ఆఫీసర్స్,ఓపిఒలు , పోలింగ్ ఆఫీసర్ లు పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినుయోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఫెసిలిటిషన్ సెంటర్స్ లో తమ పోస్టల్ బ్యాలెట్ ని వినియోగించుకున్నారని పోలీస్ సిబ్బంది కూడా తమ ఓటు హక్కు ని పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని సాధ్యమైనంత వరకు ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ అత్యధికంగా ఉద్యోగస్తులు వినియోగించుకున్నారని తెలిపినారు.పోస్టల్ బ్యాలెట్లు 2018 లో 3154 తీసుకొనగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 6368 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగిచుకొన్నారు అని తెలిపినారు .

జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాలలోని ఏర్పాటు చేసిన 2439 పోలింగ్ స్టేషన్లలో అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్ 135 వున్నాయి అని వీటి లింకును రిటర్నింగ్ అధికారులు జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాలకు కు అనుసంధానం చేశారు. 369, రూట్స్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు.

### ఎపిక్ కార్డ్స్ .. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్

ఎపిక్ కార్డ్స్3,72,758 కార్డ్స్ ఇప్పటి వరకు పంపిణి చేసాము అని అలాగే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ 90 శాతం పంపిణి జారింది అని తెలిపినారు. ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి ,పోలీస్ టీమ్స్ తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన వాటి వివరములు, ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు జిల్లా లో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన (నగదు ,ఆభరణాలు, బంగారం మొత్తము విలువ ) 60,కోట్లు 82 లక్షల 93 వేల 018 రూపాయల్లో, నగదు : 36,13,52,308, బంగారం, వెండి మిగతా ఇతరత్ర విలువైన వస్తువులు : 24,69,40,710, స్వాధీనం చేసుకొని అలాగే ఆబ్కారీ (ఎక్సైజ్) శాఖ ఆధ్వర్యంలో రెండు లక్షల పది హేడు వేల డెబై మూడు (2,29,214) లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 1,292 కేసులు నమోదు 598 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని... ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, పోలీస్ టీమ్స్ రానున్న 48 గంటల పరిధి లో ఇంకా టీమ్స్ అవసమైన మేరకు పెంచుతాము అని .మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పట్టుకున్న నగదు తీసుకునేందుకు గ్రీవెన్స్ కమిటీ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనల ప్రకారం ఎవరూ కూడా రూ.50వేల కంటే ఎక్కువ నగదుతో ప్రయాణం చేయొద్దని,అన్నారు.. జిల్లాలో పోలీసులు ఎఫ్ఎస్టీ బృందాలు తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ f12 లో గ్రీవెన్స్ కమిటీ పరిశీలి స్తుందని, తెలిపారు.

### సీ– విజిల్ యాప్

జిల్లాలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లయితే ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సీ- విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇప్పటి వరకు సీ- విజిల్ యాప్ ద్వారా 430 కేసులు నమోదు కాగా వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

# మూడు విప్లవ సంస్థల ఐక్యత

- కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 39 వ వర్ధంతి సభలో వెల్లడి చేసిన మూడు విప్లవ సంస్థల ఐక్యత ప్రకటన.
- హాజరైన సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్, సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన పార్టీలకు చెందిన శ్రేణులు.
- మూడు విప్లవ సంస్థల ఉమ్మడి రాజకీయ పత్రిక 'పీడిత జన ప్రతిఘటన' గా చేసిన తీర్మానం.
- డిసెంబర్-జనవరి మాసాల్లో మూడు విప్లవ పార్టీలు జరపబోయే ప్లీనరీ సమావేశంలో విలీన ప్రక్రియను అధికారపూర్వకంగా నిర్వహిస్తామని తెలియజేసిన నేతలు.

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 28

గోదావరిలోయ ప్రతిఘటన విప్లవోద్యమ నేత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి సిద్ధాంత వెలుగులో పయనించే విప్లవ సంస్థలు ఐక్యం కావాలని మూడు విప్లవ సంస్థలకు



చెందిన నేతలు సిపిఐ(ఎం.ఎల్ )క్రాంతి జాతీయ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్ రాష్ట్ర నాయకులు నకిరేకంటి చిట్టిబాబు, సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి పిలుపునిచ్చారు. స్థానిక హైదరాబాద్, బాగ్ లింగంపల్లి పార్కు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, శోయబ్ హాలులో మంగళవారం రోజు, నవంబర్28, 2023 న కామ్రేడ్ సిపిరెడ్డి 39 వ వర్ధంతి సభ జరిగింది. సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి ఆధ్వర్యంలో జరిగిన సభకు సంపంగి పద్మ, రాంరెడ్డి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్ నాయక్, విప్లవ విద్యార్థి సంఘం స్రుజన్, పీఓడబ్ల్యూ(విముక్తి) రాష్ట్ర నాయకురాలు ఎం.పుణ్యవతి, తెలంగాణ రైతుకూలీ సంఘం కరీంనగర్ జిల్లా కన్వీనర్ డి.బాస్కర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసిఎఫ్) రాష్ట్ర నాయకులు కాంపాటి జీవన్, ఎడ్ల రాజు తదితరులు ఈసభలో పాల్గొని ప్రసంగించారు. బడా భూర్జవా, భూస్వామ్య, సామ్రాజ్యవాద దళారి దోపిడి పాలకవర్గాల ప్రయోజనాలను నెరవేర్చే ఎన్నికల వలన ఎలాంటి మౌళిక మార్పులు ఉండవని స్పష్టం చేశారు. ప్రజల పౌరప్రజాస్వామిక హక్కులకోసం, ప్రజల మౌళిక సమస్యల పరిష్కారానికి వర్గపోరాటాలను తీవ్రతరం చేయడం ద్వారానే అది సాధ్యమని అన్నారు. ఆర్థవలస అర్థభూస్వామ్య వ్యవస్థ కలిగిన బారతదేశంలాంటి దేశాల్లో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసుకోవడం ద్వారానే అన్ని రకాల దోపిడీ, పీడన, అణిచివేతల నుండి ఈదేశ ప్రజలకు సంపూర్ణ విముక్తి సిద్దిస్తుందని వెల్లడించారు. చివరలో నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆదారపడి ఉన్నందున బలమైన వ్యవసాయిక విప్లవోద్యమ నిర్మాణానికి తమ చివరిశ్వాస వరకు క్రుషిచేసిన ఎందరో విప్లవ కారులు అమరులైయ్యారని గుర్తుచేస్తూ రెండు నిముషాలు మౌనం పాటిస్తూ, ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. అనంతరం సభలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానం వెలుగులో కామ్రేడ్ సిపిరెడ్డి లైనులో గత 8 సంవత్సరాలుగా మూడు విప్లవ సంస్థలు కలిసి పనిచేసిన అనుభవంతో ఇకమీదట విడివిడిగా ఉండనవసరం లేదని బావించి, ఒకే ఎం.ఎల్ పార్టీగా నిర్మాణం గావడానికి సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా కొనసాగుతున్నట్లు మరియు మూడు పార్టీలకు చెందిన విప్లవ రాజకీయ పత్రికగా పీడిత జన ప్రతిఘటన గా రాబోతున్నట్లు తీర్మానం చేశారు.

jayabheridaily.com

ప్రభాత జయభేరి



# అధికారం అడ్డుపెట్టుకొని అక్రమ దాడులు

- అభివృద్ధి పేరుతో వేల కోట్ల దోపిడీ
- బహుజన జాతుల కు జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక బయటకు వచ్చాను
- బహుజన బిడ్డలు పోటీ చేస్తే అగ్రకుల నాయకులు దాడులు
- జనరల్ స్థానంలో అగ్ర కుల నాయకులకు రిజర్వేషన్ లు
- బిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది.
- అవినీతితో సంపాదించిన సొమ్ముతో బహుజన ఓట్లను కొనుగోలు
- ఓటర్లను మద్యం మత్తులో ఉంచి అధికారంలోకి రావాలని కుట్రలు
- సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- నాపై జరిగిన దాడులలో జగదీష్ రెడ్డి, దామోదర్ రెడ్డి భాగస్వాములు
- బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న నియంతృత్వ నిరంకుశ పాలన వైఖరిని తట్టుకోలేక బయటకు వస్తే, వచ్చిన నాటి నుంచి కుట్రలు, దాడులు చేస్తున్నారని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ యాదవ్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని బిఎస్పి పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని మంత్రి జగదీశ్ రెడ్డి ఏ విధంగా దాడులు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో వేలకోట్ల రూపాయలు సంపాదించుకొని నవంబర్ 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని అనుకుంటున్నారని అన్నారు. కానీ సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని డబ్బులకు ఓట్లు అమ్ముకునే స్థితిలో లేరని అన్నారు. అధికారంలోకి రావడానికి మద్యం మత్తుకు బానిసలు చేస్తూ పెద్ద ఎత్తున మద్యం పంపిణీ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రోజురోజుకీ బహుజన వాదం బల పడుతుండడంతో నాకు మద్దతు తెలుపుతున్న ప్రజలపై పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన బీఎస్పీ పార్టీ రాజ్యాధికార సభకు ప్రజలు హాజరు కాకుండా చేసేందుకు సర్వశక్తుల ప్రయత్నం చేశారని అన్నారు. అయినప్పటికీ ప్రజలు పెద్ద ఎత్తున సభకు హాజరై కర్రు కాల్చి వాత పెట్టినట్లుగా చేశారని పేర్కొన్నారు. పోలీసులతో, సొంత



మనుషులతో ఎక్కడికి వెళ్లినా ఆరా తీస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో గత పాలకుల వల్ల ప్రజాస్వామ్యం కూని అయిందని, మరొకసారి వీరికి అవకాశం ఇస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. దామోదర్ రెడ్డి, జగదీష్ రెడ్డి ఇద్దరు కుట్రపన్ని నాపై అత్యాయత్నానికి ఒడి కట్టారని ఆరోపించారు. గత పాలకులతో నిజాం పాలన తలపిస్తుందని, ఆ పాలన నుంచి విముక్తి పొందాలంటే ఓటు ఆయుధంతో ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో ఓటమి భయంతో అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలని సూచించారు. అభివృద్ధి పేరుతో మంత్రి జగదీష్‌రెడ్డి వేలకోట్ల రూపాయలు సంపాదించాడు అనడానికి హైదరాబాద్ సమీపంలో ఫామ్ హౌస్, నాగారంలో మూడు అంతస్తుల భవనం నిదర్శనాలని అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అగ్రకులానికి చెందిన ముగ్గురిలో ఎవరు గెలిచినా అక్రమ సంపాదనతో కొనుగోలు చేసిన ఓట్ల తోనే గెలిచినట్లుగాని, అభిమానంతో వేసిన ఓట్లతో కాదని ప్రజలు గుర్తించాలని అన్నారు. బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యేగా నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లుగా భావించాలని సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే నాకు మద్దతు తెలిపి ఏనుగు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. విలేకరుల సమావేశంలో బిఎస్పి పార్టీ పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, పాతర్లపాడు సర్పంచి కేశ బోయిన మల్లయ్య, బాణాల విజయ్ కుమార్, మాంద్ర మల్లయ్య, బొల్లి సైదులు, భారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్పీకే విశ్వబ్రాహ్మణ సంఘం మద్దతు

- బహుజన వాదాన్ని గెలిపించాలి
- ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది బలపడుతున్న బీఎస్పీ పార్టీ

**జయభేరి, సూర్యాపేట :**

బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ కి పెన్ పహాడ్ మండలం విశ్వబ్రాహ్మణ సంఘం మద్దతు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఆ సంఘం మండల అధ్యక్షులు తాడోజు జనార్ధన చారి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు నెమ్మాని జానయ్య చారి, జనరల్ సెక్రెటరీ నెమ్మాని పోతులూరి చారి, కార్యదర్శి అనుమోజు వెంకటాచారి, సభ్యులు శ్రీపాద వెంకట నరసింహ చారి బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాను కప్పి సాదారంగా స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన బిడ్డ జానన్నను గెలిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని, అందుకు ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.





# ప్రచార సమయం ముగిసింది

- 48 గంటల నిభందనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఎస్పి రాహుల్ హెగ్డే IPS.

**జయభేరి, సూర్యాపేట :**

అసెంబ్లీ ఎన్నికలకు సంభందించి 28వ తేదీ సా.5 గంటల వరకు రాజకీయ పార్టీలకు ఇచ్చిన ప్రచార సమయం ముగిసింది. ఎవ్వరూ కూడా ప్రచారం చేయొద్దు, సామాజిక మాధ్యమంలో వాట్సప్, ఫేస్ బుక్ మొ., ఆన్లైన్ నందు, SMS రూపంలో కూడా ప్రచారం చేయకూడదు. 144 సెక్షన్ అమలులో ఉన్నది, 5 గురు కంటే ఎక్కువగా, గుంపులుగా ఉండవద్దు, సభలు, సమావేశాలు, ర్యాలీలు చేయవద్దు అని ఎస్పీ హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు, ఎన్నికల నియమావళి లోబడి ప్రతిఒక్కరూ నడుచుకోవాలి.



రెచ్చగొట్టడం, తగాదాలు, గొడవలు పడటం చేస్తే కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎన్నికల కేసులు ఒకసారి నమోదైతే ఎన్నికలు వచ్చిన ప్రతి సారి జీవితంలో సమస్యలు ఎదుర్కోవాలి. విద్యార్థులు, యువత కేసుల్లో ఇరుకుంటే ఉద్యోగాలు, విదేశాల చదువు విషయంలో సమస్యలు వస్తాయి అని ఎస్పీ తెలిపినారు.

ప్రచారం సమయం ముగిసింది ఓటరు కానివారు, స్థానికేతరులు నియోజకవర్గాలు, గ్రామాలు, వార్డులు వదిలి వెళ్లిపోవాలి. 48 గంటల నిభందనలు అమలులో ఉన్నాయి. పోలీస్ నిచితమైన నిఘా ఉన్నది అని గుర్తు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశాం, 100 మీటర్లు, 200 మీటర్లు పరిది ఆంక్షలు అమలు చేస్తున్నాము, ప్రతి ఒక్కరూ పోలీసు సూచనలు, ఎన్నికల నియమ నిభందనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలి అని ఎస్పీ కోరినారు.



# సూర్యాపేటలో బహుజన గళం ఎటువైపు?

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి చతుర్ముఖ ఎన్నికలు వేడెక్కుతున్నాయి. టిఆర్ఎస్ పార్టీ నుండి మంత్రి జగదీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, బిజెపి నుంచి సంకినేని వెంకటేశ్వరరావు పోటీలో పాల్గొంటున్నారు. కానీ ఈసారి పేట చరిత్రలో మొట్టమొదటిసారిగా బీఎస్పీ పార్టీ నుండి వట్టే జానయ్య యాదవ్ పోటీలో పాల్గొంటున్నారు. సాధించుకున్న తెలంగాణలో నీళ్లు నిధులు నియామకాల పేరిట సూర్యపేట అసెంబ్లీలో అగ్రవర్ణ నాయకుడు రెడ్డి సామాజిక వర్గం వ్యక్తి జగదీష్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నాడు. 2014 సంవత్సరం ముందు ఇతను ఒక సాధారణ వ్యక్తి. మరి ఈరోజు వేలకోట్లకు అధిపతి ఎలా అయ్యాడు? నాడు డొక్కు స్కూటర్ పెట్రోల్ లేని వ్యక్తి ఈరోజు బెంగళూరు హైదరాబాద్ చుట్టుముట్టు సూర్యాపేట భూములన్నీ తన బినామీల పేరిట ఎలా సంపాదించాడు? మొదటిసారిగా విద్యాశాఖ మంత్రిగా విఫలమయి ఆ తర్వాత కరెంటు మంత్రిగా వేల కోట్లు ఎలా కూడా పెట్టాడు? కాలేశ్వరం ప్రాజెక్టు కరెంట్ బిల్లు వేల కోట్లు ఎలా మింగుతున్నాడు. సుందరీ కరణ పేరుతో సూర్యాపేటను దోచుకున్న దగకోరు. మినీ ట్యాంక్ బండ్ పేరిట సద్దుల చెరువును ఆక్రమించిన భూ బకాసురుడు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పిన మంత్రి ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ప్రజాధనం ఎలా దోచుకోవాలో తన అనుచరులతో ఆలోచన. ఇదేనా ప్రజలతో నీ దోస్తీ మీ ఇంటి వాడనని చెప్పి ఆ ఇల్లు నే దోచుకున్న నీతిలేని నాయకుడివి. మోడ్రన్ మార్కెట్ పేరిట చిరుపేద వ్యాపారులను నట్టేట ముంచితివి. మెడికల్ కాలేజీ పేరిట నీ బంధువు ప్రజల దగ్గర ఉద్యోగాల వ్యాపారం. నీ రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగాలని కలెక్టర్ బంగాళాను నీ భూముల దగ్గరే నిర్మించడం. ఇలా చెప్పుకుంటూ పోతే నీ ఆక్రమణలు కోకొల్లలు.

ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి రాంరెడ్డి దామోదర్ రెడ్డి రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేశారు ఉమ్మడి జిల్లాలో పేరున్న నాయకుడు. కానీ సూర్యాపేట అభివృద్ధి మాత్రం శూన్యం అందిన కాడికి అనుచర గలం దోచుకున్నారు ఏమాత్రం అభివృద్ధి చేయని నాయకుడు. కమలం పువ్వు నుండి మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు బరిలో నిలిచి ఉన్నాడు ఈయన ఒక్క పార్టీలో కూడా నిలకడలేని నాయకుడు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న సూర్యాపేట నిధులు తెప్పియడంలో విఫలమయ్యాడు ఎన్నో ఏళ్లుగా ఎదురు ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే లైను మంజూరు చేయడంలో విఫలమయ్యాడు కులం మతం పేరుతో బిజెపి ప్రభుత్వం ప్రజలను అత్యాచారాలు హత్యలు మత దాడులు జరిపిస్తుంది. బిజెపి ప్రభుత్వంలో దేశంలో నిరుద్యోగం ఆర్థిక లోటు పేదరికం అధిక ధరలు ఎక్కువయ్యాయి.

పేటలో మొట్టమొదటిసారిగా ఒక బహుజన బిడ్డ ఒట్టే జానయ్య యాదవ్ ఈ వెలమారెడ్డిలను ఎదిరించి నా బీసీ ఎస్టీ ఎస్సి బిడ్డలు రాజ్యమేళాలని మాట్లాడితే మీ రాజ్యం అతనిని గుండా కబ్జాకోర్ అని ముద్ర వేసింది ఎందుకు? కేవలం ఒక బహుజనుడు పేటలో ఎమ్మెల్యే టికెట్ అడిగినందుకేనా?? సూర్యాపేటలో బహుజన అగ్రవర్ణ పేదలు సబ్బండ వర్గాలు చాపకింది నీరు లాగా బహుజన గలం శిబితీగలవులే నీ వెలమ రెడ్డిల మెడకు ఉరితాలుగా మారబోతున్నాయి. నవంబర్ 30వ తారీఖున పేట ప్రజలు బహుజన అభ్యర్థి వట్టే జనయ్య యాదవ్ గారికి అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి అసెంబ్లీకి పంపియనున్నారు. దొరలరా జాగ్రత్త బిడ్డ!! ముళ్ళెముట సదురుకొని మీ తుంగతుర్తికి పయనం కాండ్రీ.. దొర సాలు దొర మా సూర్యాపేటను మేమే ఏలుకుంటాము...

-అమ్రు నాయక్

# కిం.. కర్తవ్యం అధికార పార్టీలో అంతర్మథనం

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 28**

అధికార పార్టీపై జనాల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతున్నది. ప్రచారానికి వస్తున్న బీఆరెస్ అభ్యర్థులతో పాటు మంత్రులను సైతం ప్రజలు నిలదీస్తున్నారు. గులాబీ బాస్ ప్రజా ఆశీర్వాద సభలు పూర్తయినా నిరసనలు, నిలదీతలు ఆగడం లేదు. ఆసరా, రేషన్ కార్డులు, దళిత బంధు.. ఇలాంటి అనేక పథకాలలోని లోపాలు, జాప్యం అభ్యర్థులకు తలనొప్పిగా మారాయి. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వీఆర్వోలు, కౌలు రైతులు, ధరణి బాధితులు, హోంగార్డులు, పోలీసుల్లో కొందరు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారనేది ఆ పార్టీ నేతల్లో ఒక సాధారణ అభిప్రాయంగానే ఉన్నది. ఈ సెక్షన్ ప్రజల ఓట్లు తమకు దూరమై.. ప్రత్యర్థి పార్టీకి అనుకూలంగా మారుతాయనే గుబులు గులాబీ నేతలను వెంటాడుతున్నది. అన్నిపార్టీకన్నా ముందే సెప్టెంబరులోనే ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ మొదలుపెట్టింది. దాదాపు మూడు నెలలు గడుస్తున్నా ప్రజల్లో అసంతృప్తిని కంట్రోల్ చేయలేకపోయింది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ వేవ్ కొనసాగుతున్నదని ప్రజల్లో పెరుగుతున్న ఓపెన్ టాక్ను సైతం కట్టడి చేయలేకపోయామనే బీఆర్ఎస్ అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుకు కేంద్ర ఉద్యోగులతో సమానంగా వేతనాలిస్తున్నామని, ఏ రాష్ట్రంలోనూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇంతగా వేతనాలు లేవని, పీఆర్సీ ఫిట్మెంట్ కూడా గణనీయంగా పెంచామని అధికార పార్టీ చెప్పుకుంటున్నా ఆ సెక్షన్ల నుంచి ఆశించినంత ఆదరణ లభించడం లేదు. సకాలంలో జీతాలు రాకపోవడం, దీనికితోడు లోన్లు, ఈఎంఐల చిక్కులు, దీర్ఘకాలంగా డీఏలు పెండింగ్, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లుల చెల్లింపులు లేకపోవడం, అలవెన్సులు ఆగిపోవడం వంటివన్నీ ఉద్యోగుల్లో వ్యతిరేకతకు కారణమయ్యాయి. ప్రభుత్వం ఇచ్చిన జీవో 317, బదిలీలు, పదోన్నతులు, స్పౌజ్ ట్రాన్స్‌ఫర్లు, ఖాళీ పోస్టుల భర్తీలో జాప్యం తదితరాలతో ఉపాధ్యాయుల్లో అసంతృప్తి నెలకొన్నది. నోటిఫికేషన్లు ఇచ్చినా ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల రద్దు తదితరాలతో విద్యార్థులు, నిరుద్యోగులు, యువతలో వ్యతిరేకత భారీగా ఉన్నది. ధరణి వ్యవస్థను అధికార పార్టీ గొప్పగా చెప్పుకుంటున్నా దానితో సమస్యలు ఎదుర్కొంటున్న వారు, కౌలు రైతుల నుంచి సైతం వ్యతిరేకత వస్తున్నది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు పర్యటన తర్వాత




కూడా ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత తగ్గకపోవడం గమనార్హం. రాష్ట్రంలో మత ఘర్షణలకు తావులేదని, అందరూ సామరస్యంగా ఉన్నారని, అన్ని మతాలకు తగిన గౌరవం ఇస్తున్నామని బీఆరెస్ చెప్పుకుంటున్నది. కానీ బీఆర్ఎస్ పదేండ్ల ఆచరణ, పాలన చూసిన తర్వాత క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ మత సంఘాలు స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకున్నాయి. ఆ మతాలకు చెందిన జమాతె ఇస్లామీ హింద్, క్రిస్టియన్ సమాఖ్య తదితరాలు కాంగ్రెస్కు బహిరంగంగానే మద్దతు పలికాయి. లౌకిక పార్టీగా బీఆర్ఎస్ చెప్పుకుంటున్నా రెండు మతాలు పదేండ్లుగా సహకరించినా ఈసారి ప్రతికూలంగా ఉండనున్నట్టు నిర్ణయం తీసుకున్నాయి. సిరిసిల్లలో పద్మశాలి, పటాన్చెరులో ముదిరాజ్ తదితర పలు కుల సంఘాలు సైతం ఓపెన్గానే బీఆర్ఎస్కు వ్యతిరేక వైఖరి తీసుకున్నాయి. వివిధ స్థాయిల్లో ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధుల్లోనూ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానిక సంస్థలకు ప్రభుత్వం రూ.10 లక్షల ప్రోత్సాహకం ఇస్తుందని హామీ ఇచ్చినా అది అమలుకాలేదు. పల్లె ప్రగతిలో సొంతంగా ఖర్చుపెట్టి పనులు చేసినా ప్రభుత్వం నుంచి బిల్లులు రాలేదు. కొందరు సర్పంచ్లు ఆత్మహత్య చేసుకోవడం, పంచాయతీరాజ్ ఉద్యోగులకు దీర్ఘకాలంగా జీతాల్లేకపోవడం.. వంటివి కూడా బీఆర్ఎస్కు వ్యతిరేకంగా మారడానికి దారితీశాయి. దీన్ని దృష్టిలో పెట్టుకునే స్థానిక ప్రజాప్రతినిధులకు పీసీసీ చీఫ్ ఓపెన్ లెటర్ రాసి సహకారాన్ని కోరారు. ప్రభుత్వ సర్వీసులో ఉన్న కింది స్థాయి ఉద్యోగుల్లోనూ ప్రభుత్వంపై వ్యతిరేకతే ఉన్నది. కానీ దాన్ని బహిర్గత పర్చలేని పరిస్థితుల్లో ఓపెన్గా డిస్కస్ చేయకుండా సైలెంట్గా ఉండిపోయారు. వీఆర్వోల్లో సైతం ఇలాంటి వ్యతిరేక అభిప్రాయాలే ఉన్నాయి. ఎమ్మెల్యేలు మొదలు సీఎం వరకు ఎవరూ ప్రజలకు అందుబాటులో లేకపోవడం, అనూహ్యమైన సంపదను పోగేసుకోవడం వంటి స్పష్టంగా కనిపిస్తున్నాయి. సంక్షేమ పథకాల ఫలాలు అందుకోవాలంటే ఎమ్మెల్యేలకు కమిషన్లు ఇవ్వాల్సి రావడం, దరఖాస్తు చేసుకున్నా రేషన్ కార్డులు రాకపోవడం, ధరణి సమస్యలకు పరిష్కారం లేకపోవడం, వివిధ స్థాయిల్లో లంచాలు ఇవ్వాల్సి రావడం, భూకబ్జా ఆరోపణలు.. ఇలాంటివన్నీ ప్రజల్లో అధికార పార్టీ అభ్యర్థులపై వ్యతిరేకతకు ఒక కారణంగా కనిపిస్తున్నాయి. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రజలను బీఆర్ఎస్ లీడర్లు పట్టించుకోవడంలేదనే అభిప్రాయం రూరల్ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నదిప్రచారంలో కొలిక్కిరాని ఓటర్లను పోల్ మేనేజ్మెంట్ ద్వారా దారికి తెచ్చుకోవచ్చనే అభిప్రాయం అధికార పార్టీ అభ్యర్థుల్లో వ్యక్తమవుతున్నది. కానీ ఈసారి అది ఆ స్థాయి దాటిపోయిందనే గుబులు వారిని వెంటాడుతున్నది. ఒకవైపు పార్టీ, మరోవైపు అభ్యర్థులపై ఉన్న వ్యతిరేకతతో ఓటర్లు ఇప్పటికే స్పష్టమైన నిర్ణయానికి వచ్చారని, పోల్ మేనేజ్మెంట్తో కంట్రోల్ అయ్యే పరిస్థితి లేదని, పరిస్థితి చేయి దాటిపోయిదని, ఓటింగ్ సమయంలో అనుకూలంగా మారుతుందనే ఆశలూ అధికార పార్టీ క్యాండిడేట్స్లో వ్యక్తం కావడంలేదు. పదేళ్లుగా అధికారంలో ఉన్నందున యాంటీ ఇన్కం బెన్సీ ఒక మేరకు ఉండడం సహజమే అయినా మార్పు దిశగా ప్రజలు ఆలోచిస్తున్నారనేది ఈసారి క్షేత్రస్థాయిలో బలంగా కనిపిస్తున్నదని పలువురు బీఆర్ఎస్ అభ్యర్థులే చెబుతుండటం గమనార్హం. రెండు నెలలుగా కంట్రోల్ కాని వ్యతిరేకత.. రెండు రోజుల్లో అదుపులోకి వస్తుందనుకునే భ్రమలు సైతం లేవనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ కు బిగ్ షాక్

- మున్సిపల్ వైస్ చైర్మన్ వార్డ్ నుండి భారీగా చేరికలు
- బీఆర్ఎస్ ను విడి కాంగ్రెస్ లోకి ఉద్యనకారుడు షేక్ నసీర్

**జయభేరి, సూర్యాపేట :**

ఎన్నికలు మరో రెండు రోజులు ఉండగానే కాంగ్రెస్ లో వలసల జోరు ఊపందుకుంది. ఉద్యమకారులను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు పెరుగుతున్నాయి. తాజాగా సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ వార్డ్ నుండి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనగాని రాంబాబు ఆధ్వర్యంలో సర్వోత్తమ్ రెడ్డి సమక్షంలో ఉద్యమకారుడు ఎస్కె బాబా తో పాటు నసీర్, రఫీ, అప్పి, జహంగీర్, వీరు, సంతోష్, బాబులు , సలీం, ప్రదీప్, మధు, పవన్, వీరేశ్, సల్మాన్, నసీర్ మరో 50మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమా పథకాలు ఎవరికి రాలేదని ఆరోపించారు.

# విశ్వాస ఘాతకుడు రెడ్యానాయక్

- కాంగ్రెస్‌లో పదవులు అనుభవించి, గుండెలపై తన్నాడు..
- ఆయన కుటుంబ దందాలకు ఓటుతో సమాధానం చెప్పాలి...
- మరిపెడ బహిరంగ సభలో టీపీసీసీ చీఫ్ రేవంత్రెడ్డి

**జయభేరి, మహబూబాబాద్, నవంబరు 28**

సర్పంచ్ నుంచి మంత్రి వరకు కాంగ్రెస్ ద్వారానే అనేక పదవులు అనుభవించి, స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్ దొరల పంచన చేరిన డీఎస్ రెడ్యానాయక్ కుటుంబ దందాలకు కాంగ్రెస్ ఓటుతో సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ విజయభేరి సభ ను మహబూబాబాద్ జిల్లా మరిపెడలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. చిన్న ఉద్యోగం కోసం సీనియర్ నేత రామ సహాయం సురేందర్రెడ్డి వద్దకు వెళ్లిన రెడ్యానాయక్కు సర్పంచ్, సమితి ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, మంత్రి పదవులతో పాటు ఆ యన కూతురుకు కూడా పక్క నియోజకవర్గంలో ఎ మ్మెల్యేను చేస్తే కాంగ్రెస్ గుండెల మీద తన్ని దొరల పంచన చేరడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

రెడ్యా కొడుకు బియ్యం దందా, భార్య ఇసుక దందా, కూతురు కమీషన్ల దందా కొనసాగిస్తూ ని యోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ధ్వజమెత్తారు. కేజీ టు పీజీ విద్యావకాశాలు కల్పిస్తున్నట్లు బీఆర్ఎస్ ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ డోర్నకల్ నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల లేకపోవడం రెడ్యా పని తీరుకు అద్దం పడుతోందన్నారు.

ఈ ప్రాంత లంబాడీ బిడ్డలు చదువుకుంటే రాజకీయ చైతన్యంతో ప్రశ్నిస్తారని గిరి జనులను చదువుకు దూరం చేసేకుట్ర చేశారన్నారు. నాగార్జునసాగర్, కృష్ణనది జలాలు నియోజకవర్గం పక్క నుంచే వెళ్తున్నప్పటికి ఆ జలాలను ఇటు మళ్లించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. జలాలు మళ్లించి ఉంటే పాతికేళ్ల కిందటే డోర్నకల్ నియోజకవర్గమంతా సస్యశ్యామలం అయ్యేదన్నారు. కేసీఆర్ కుటుంబం దారిలోనే రెడ్యానాయక్ కుటుంబం కమీషన్ల దందా కొనసాగిస్తోందని రేవంత్రెడ్డి ఆరోపించారు.

రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. పదేళ్లుగా ప్రజల మధ్యనే పోరాటం కొనసాగిస్తున్న డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్కు 25 వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ అల్లుడు మంత్రి హరీష్‌రావు నోటి దురుసుతోనే రాష్ట్ర ప్రజానీకానికి అందాల్సిన రూ.5 వేల కోట్లపై చిలుకు రైతుబంధు నగదు రైతాంగానికి అందకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు.

ప్రభాత జయభేరి jayabheridaily.com

# ప్రత్యేక హోదా తారక మంత్రం అవుతుందా

✍ జయభేరి, విజయవాడ, నవంబర్ 28:

ఏపీలో కాంగ్రెస్ పునరాగమనానికి ప్రయత్నాలు ప్రారంభించింది.మరుగున పడిపోయిన ప్రత్యేక హోదా గళం ఎత్తుకుంది. విశాఖ స్టీల్ ఉద్యమంలో బలమైన వాయిస్ ను వినిపించాలని నిర్ణయానికి వచ్చింది. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రారంభమైంది. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సానుకూల ఫలితాలు వచ్చిన మరుక్షణం.. ఏపీలో ప్రత్యేక హోదా తో పాటు విశాఖ స్టీల్ ఉద్యమాన్ని పతాకస్థాయిలోకి తీసుకెళ్లాలి అన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఏపీలో వైసీపీకి నష్టం తప్పదని విశ్లేషణలు వెలువడుతున్నాయి.వాస్తవానికి కాంగ్రెస్ కు ఏపీలో కనీస ప్రాతినిధ్యం లేదు. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ కారణమని సాకుగా చూపుతూ చాలామంది నాయకులు ఆ పార్టీని వీడారు. కానీ కాంగ్రెస్ పార్టీ అంటే వారికి అభిమానం చావలేదు. ప్రాంతీయ పార్టీల్లో అయిష్టంగానే కొనసాగుతున్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ ఏపీలో యాక్టివ్ అయితే అటువంటి నాయకులు రీ బ్యాక్ అవడం ఖాయం. వైసీపీలో ఉన్న నాయకుల్లో 90 శాతం కాంగ్రెస్ భావజాలం ఉన్నవారే. కాంగ్రెస్ పార్టీలో ఎదిగిన వారే. అటువంటి వారంతా తిరిగి కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉంది.అందుకే కాంగ్రెస్ పార్టీ కూడా ఏపీ విషయంలో ఒక ప్రణాళిక బద్ధంగా వెళుతున్నట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికిప్పుడు ఎదిగిపోయే పొజిషన్ ఏపీలో లేదు. కానీ 2029 ఎన్నికల నాటికి కాంగ్రెస్ మాత్రం యాక్టివ్ అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాము అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఏపీకి ప్రత్యేక హోదా తో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను పర్యవేక్షిస్తామని భావి ప్రధానిగా భావిస్తున్న రాహుల్ గాంధీ ప్రకటన చేయడం విశేషం. ఇక్కడ ఒక్క విషయం మాత్రం ప్రస్తావించాలి. తాము రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని కానీ.. వస్తే మాత్రమే ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించలేదు. కేంద్రంలో అధికారంలోకి వస్తే చాలు ఏపీకి ప్రత్యేక వరాలు ప్రకటిస్తామని మాత్రం చెబుతుండడం ప్రస్తావించాల్సిన విషయం. ప్రత్యేక హోదా తో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నది ఒక్క కాంగ్రెస్ పార్టీ అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అధికారంలో ఉన్న వైసిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి, జనసేన నేరుగా కేంద్రం ప్రభుత్వం పై విమర్శలు చేయడం లేదు. తమకు తామే పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. ఇటువంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వంపై బలంగా మాట్లాడుతున్నది మాత్రం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులే. అతి తక్కువ మంది ఉన్నా తమ వాయిస్ ను వినిపించ గలుగుతున్నారు.ఒకవేళ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. ఏపీ నుంచి మాట్లాడే కాంగ్రెస్ నాయకుల సంఖ్య పెరుగుతుంది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు సైతం పెరుగుతాయి. అందుకే సీనియర్ నాయకుడు కేవీపీ రామచంద్రరావు లాంటి నాయకులు యాక్టివ్ కావడం అందులో భాగమే నన్న విశ్లేషణలు వెలవడుతున్నాయి.

# మళ్లీ యాక్టివ్ కానున్న చంద్రబాబు

✍ జయభేరి, తిరుమల, నవంబర్ 28:

టీడీపీ అధినేత చంద్రబాబు డిసెంబర్ మొదటి వారం నుంచి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టై జైలుకు వెళ్లిన క్రమంలో ఆయన తాత్కాలికంగా రాజకీయాలకు దూరమయ్యారు. ఇటీవలే ఆయనకు ఈ కేసులో హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. కంటి ఆపరేషన్ తర్వాత చంద్రబాబు, కొద్ది రోజులుగా హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు. తొలుత పుణ్యక్షేత్రాల సందర్శన అనంతరం ఆయన డిసెంబర్ తొలి వారం నుంచి పూర్తి స్థాయి రాజకీయాలు, పార్టీపై ఫోకస్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 30న సాయంత్రం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వెళ్లనున్నారు. అనంతరం డిసెంబర్ 1న ఉదయం శ్రీవారి దర్శనం చేసుకుంటారు. తర్వాత రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరి అమరావతికి వెళ్లనున్నారు. మరుసటి రోజు బెజవాడ దుర్గమ్మ, సింహాచలం అప్పన్న, శ్రీశైల మల్లన్న ఆలయాలను సందర్శించనున్నారు. ప్రముఖ ఆలయాల్లో దర్శనం అనంతరం రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటారు.చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. సోమవారం సాయంత్రం ఆయన తన సతీమణి భువనేశ్వరితో కలిసి ఢిల్లీ చేరుకున్నారు. న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా కుమారుడి వివాహ రిసెప్షన్ కు ఆయన హాజరు కానున్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు టీడీపీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. మంగళవారం సాయంత్రం తిరిగి హైదరాబాద్ రానున్నారు. కాగా, చంద్రబాబు కేసులకు సంబంధించి సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టుల్లో వాదనలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే.స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు ఈ నెల 20న ఏపీ హైకోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలో 16వ కోర్టులో ఐటెం నెం.64 కింద ఇది లిస్ట్ అయింది. కాగా, ఈ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి, ఆ నిధులు టీడీపీ ఖాతాలకు మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని హైకోర్టు ఆయనకు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ప్రభుత్వం ఈ నెల 21న సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# మూడో పెళ్లికి.. రెండో భార్య సాక్షి

✍ జయభేరి, విజయవాడ, నవంబర్ 28:

వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ మూడో సారి ఒకింటి వారయ్యారు. కైకలూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సుజాతను వివాహం చేసుకున్నారు. సుజాత ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణకు ఇది మూడో వివాహం. ఈ మూడో పెళ్లికి రెండో భార్య సాక్షి సంతకం చేయడం కథలో అసలు ట్విస్ట్. భార్య, కుమారుడు సమక్షంలోనే మూడో పెళ్లి జరిగింది. ఎమ్మెల్సీ మొదటి భార్య అనారోగ్యంతో చనిపోయారు. అప్పటికి ఆమెకు ఓ కుమార్తె ఉంది. తర్వాత వెంకట రమణ రెండో పెళ్లి చేసుకున్నారు. రెండో పెళ్లి ద్వారా ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. ఇప్పుడు మూడో పెళ్లి చేసుకున్నారు. మూడో పెళ్లి చేసుకున్న సుజాత ఏలూరు రేంజ్ అటవీ శాఖలో సెక్షన్ అధికారిగా పని చేస్తున్నారు. ఆమెకు కూడా గతంలో పెళ్లి జరిగి ఓ కుమారుడు ఉన్నారు. ఆమెకు రెండో పెళ్లి కాగా వెంకటరమణకు మూడో పెళ్లి . కుటుంబంలో ఎలాంటి గొడవలు రాకుండా రెండో భార్యను ఒప్పించి ఎమ్మెల్సీ మూడో పెళ్లి చేసుకున్నారు. స్వయంగా రెండో భార్య సాక్షి సంతకం చేయడమే దీనికి కారణం. జయ మంగళ వెంకట రమణ ఇటీవలి కాలం వరకూ టీడీపీలోనే ఉన్నారు. ఆయన కైకలూరు నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉన్నారు. జయమంగళ వెంకటరమణ 1999లో తెలుగుదేశం ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 2005లో కైకలూరు జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున కైకలూరు నియోజకవర్గం గెలిచి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 2014లో జరిగిన ఎన్నికల్లో బీజేపీతో పొత్తుల్లో భాగంగా టికెట్ ఇవ్వలేదు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు.ఆ తర్వాత టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. వైసీపీలో చేరిన వెంటనే ఆయనకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఆఫర్ చేశారు. ఎన్నికల్లో ఆయన నిలబడి.. ఉత్కంఠ పోరులో రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలిచారు.

# భారతదేశపు తొలి విమాన చోదకుడు

## గొప్ప పారిశ్రామికవేత్త జెఆర్డి టాటా - నేడు ఆయన వర్ధంతి

✍ జయభేరి, హైదరాబాద్ :

భారతదేశపు ప్రముఖ పారిశ్రామికవేత్త, తొలి విమాన చోదకుడు, ఎయిర్ ఇండియా వ్యవస్థాపకుడు, టాటా గ్రూప్ ఛైర్మన్ జహంగీర్ రతన్ జీ దాదాభాయి టాటా, ఈయనకు 1992లో భారతరత్న పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్యారిస్ లో జన్మించిన ఈయనను "జెహ్" లేక "జేఆర్డీ"గా సంబోధిస్తారు. ఈయన తల్లి ఫ్రాన్సు దేశస్థురాలు కావడంతో, ఈయన ఫ్రెంచి భాషను మొదటి భాషగా నేర్చుకున్నాడు. 1929లో ఈయన భారతదేశములోనే మొట్టమొదటి పైలట్ లైసెన్సు పొందాడు. 1932 లో ఈయన భారత దేశపు తొలి వాణిజ్య విమానసేవలను టాటా ఎయిర్ లైన్స్ పేరుతో ప్రవేశపెట్టాడు. 1946లో అది "ఎయిర్ ఇండియా"గా రూపాంతరం చెందింది. తర్వాతికాలంలో ఆయన భారతదేశపు పౌరవిమానయాన పితామహుడుగా ప్రశంసింపబడ్డాడు.34 ఏళ్ళ వయసులో ఆయన టాటా వ్యాపారసంస్థలకు పెట్టుబడిదారీ సంస్థ హోల్డింగ్ కంపెనీ లేక మాతృసంస్థ అయిన టాటా సన్స్ సంస్థకు చైర్మనుగా బాధ్యతలు చేపట్టి 1991 వరకు ఆ పదవిలో కొనసాగాడు. సుదీర్ఘమైన ఆయన హయాంలో టాటా గ్రూపు ఆస్తులు అరవైరెండు కోట్ల రూపాయల నుండి పదివేల కోట్ల రూపాయల పైబడి పెరగగా, గ్రూపులో సంస్థలు పదిహేను నుండి నూటికి పైగా చేరుకున్నాయి.జహంగీర్ రతన్జీ దాదాభాయి టాటా ఫ్రాన్స్ లోని ప్యారిస్లో రతన్జీ దాదాభాయి టాటాకు ఆయన ఫ్రెంచ్ సతీయణి అయిన సుజానె బ్రెయిర్కూ రెండో బిడ్డగా 1904 జూలై 29 లో జన్మించాడు. ఆయన తండ్రి భారతదేశంలో తొలి పారిశ్రామికవేత్త అయిన జెంషెట్జీ టాటాకు దాయాది సోదరుడు. టాటా ఫ్రాన్స్లోని బీచ్చద్దున ఉన్న హార్డెలోట్లో తన బాల్యాన్ని గడిపినప్పుడు, ఆయనకు విమానయానం పైన ఆసక్తి ఏర్పడింది. విమానాలు నడపడంలో ఆద్యుడైన లూయిస్ బ్లేరియో నుండి ఆయన స్ఫూర్తి పొందాడు.1929 లో టాటా భారతదేశంలో మొట్టమొదట పైలట్ లైసెన్సు పొందాడు. తర్వాతి కాలంలో ఆయన భారత పౌర విమానయాన పితగా గుర్తింపు పొందాడు. భారతదేశంలో మొట్టమొదటి వాణిజ్య విమానయాన సంస్థ టాటా ఎయిర్లైన్సు 1932లో స్థాపించాడు. అదే తర్వాత 1946లో ఎయిర్ ఇండియాగా మారింది.ఆయన తల్లి ఫ్రెంచ్ దేశానికి చెందినవారవటం వల్ల ఆయన తన బాల్యాన్ని ఎక్కువగా ఫ్రాన్స్లోనే గడిపాడు. అతను నేర్చుకున్న మొదటి భాష ఫ్రెంచ్. ఆయనకు ఎన్నో ఇష్టాలుండేవి. కేంబ్రిడ్జ్లో చదువుకోవాలనుకున్నాడు. వేగంగా వెళ్లే కార్లపై మోజు పడేవాడు, ఫ్రెంచ్ సైన్యంలో లా సఫిస్ (సిపాయి) అనే రెజిమెంట్లో పనిచేశాడు. ముంబయిలోని కాథెడ్రల్, జాన్కానన్ పాఠశాల్లో చదువుకున్నాడు.

1925 లో టాటా స్టీల్ కంపెనీలో అప్పటి డైరెక్టర్ ఇన్ఛార్జి అయిన జాన్ పీటర్సన్ దగ్గర పనిచేయడానికి బొంబాయి హౌజ్కు వచ్చాడు.1938 లో టాటా సన్స్ చైర్మన్ అయిన సర్ నౌరోజీ సక్లత్ వాలా చనిపోగానే 34 ఏళ్ల వయస్సున్న జె.ఆర్.డి దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక సామ్రాజ్యానికి అధిపతి అయ్యాడు.చాలా దశాబ్దాల పాటు స్టీల్, ఇంజినీరింగ్ ఎల్లక్ట్రికల్ కంపెనీ వంటి ఎన్నో పరిశ్రమున్న టాటా గ్రూప్ సంస్థను ఉన్నత ప్రమాణాలతో, ఏ రాజకీయవేత్తకూ లంచాలూ ముడుపులూ చెల్లించకుండా, నల్లబజారు మార్గం ఎంచుకోకుండా ఆయన వ్యాపారం నడిపించాడని కీర్తి పొందాడు. ఈ రోజుకూ విశ్వాసానికి మారుగా టాటా పేరు గడించాడు. 1939 లో దేశంలో మళ్లీ మళ్లీ ఏర్పడుతున్న కొరతను తీర్చడానికై స్వయం ఆధారితమైన మౌలిక కర్బనేతర రసాయన పరిశ్రమ టాటా కెమికల్స్ను భారతదేశం కోసం ప్రారంభించాడు. 1945 టాటా స్టీల్ వారు భారత రైల్వే శాఖలో లోకోమోటివ్స్ను ఉత్పత్తి చేసే ఉద్దేశంతో టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీని స్థాపించాడు. టెల్కోను తర్వాత టాటా మోటర్స్గా మార్పు చేసి భారతదేశంలోనూ, విదేశాల్లోనూ ఆటోమోటివ్ మార్కెట్లో అత్యంతప్రధానమైనదిగాను తీర్చిదిద్దాడు. జెఆర్డి అధ్యక్షతన టాటా గ్రూప్ కంపెనీ 15 నుండి 100 కు అభివృద్ధి చెందాయి.1932 లో టాటా విమానయాన సర్వీసును ప్రారంభించడం ద్వారా ఆయనకు విమానాలపై ఉన్న ఆశ నెరవేరింది. మొట్టమొదటి భారత పౌర విమానం కరాచీలోని డ్రిగ్ రోడ్డు విమానక్షేత్రం నుండి 1932 అక్టోబరు 15 న భయుదేరి టాటానే స్వయంగా ఒంటరిగా దాన్ని నియంత్రిస్తుండగా అహ్మదాబాద్కు, అక్కడి నుండి బాంబేకు చేరింది. టాటా ఏవియేషన్ సర్వీస్ ప్రారంభమైన మొదటి సంవత్సరంలో వందకు వంద శాతం సమయపాలన పాటిస్తూ 10,000 రూపాయి లాభాన్ని పొందింది. 1953 లో ప్రభుత్వం విమానయాన వ్యాపారాన్ని జాతీయం చేయాని నిర్ణయించి ఆ పరిశ్రమకు అధ్యక్షుడుగా టాటాను ఆహ్వానించింది. దేశంలోని విమానయాన పరిశ్రమ అప్పుడు అధ్వాన్న స్థితిలో ఉండింది. టాటా ఏవియేషన్ తర్వాత 1946



లో ఎయిర్ ఇండియాగా మారింది. టాటా అంత:కరణ కలిగిన చైతన్యవంతమైన పౌరుడు, జాతికి సేవందించడంలో ఎప్పుడూ విఫలం కాలేదు. 1941 లో ఆసియాలోని మొదటి కేన్సర్ ఆసుపత్రిని టాటా నేతృత్వంలో 1941 లో ప్రారంభించాడు. అంతర్జాతీయంగా కేన్సర్కు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో టాటా మెమోరియల్ ఆసుపత్రి భారతదేశంలో మొట్టమొదటిది. దేశంలో శాస్త్ర రంగ పరిశోధన కోసం డా.హోమీబాభాకు, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్' స్థాపించడానికై టాటా గొప్ప వితరణతో గ్రాంటు ఇచ్చాడు. హోమి భాభా మాటల్లో చెప్పాంటే ఆ ఇన్స్టిట్యూట్ మన ఆటోమిక్ ఎనర్జీ ప్రోగ్రాంకి నాంది అనవచ్చు. జనాభా నియంత్రణ కోసం మొదటగా కృషి ప్రారంభించింది టాటానే.1951 జనాభా లెక్క ప్రకారం భారతదేశం 35 కోట్ల జనాభాను మించిపోయిందని ఆయన గుర్తించాడు. టాటా ఈ విషయాన్ని అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లాడు. కానీ ఆయన దాన్ని పట్టించుకోలేదు. జెఆర్డి ప్రభుత్వ స్పందన కోసం అగలేదు, మిసెస్ ఆవాబాయి వాడియా ప్రారంభించిన భారత కుటుంబ నియంత్రణ అసోసియేషన్కు పాక్షిక సాయం అందించాడు. 1970 లో ఫోర్డ్ ఫౌండేషన్తో కలిసి కుటుంబ నియంత్రణ సంస్థను స్థాపించాడు.ఈ రంగంలో ఆయన చేసిన కృషికిగాను 1992 లో ఆయనకు యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ అవార్డు ప్రదానం చేశారు.భారతదేశానికి, వాణిజ్య పరిశ్రమ రంగాకు అందించిన ఎనలేని సేవకు గుర్తుగా 1992 లో టాటాకు, ఆయన జీవించిఉండగానే ఇది ఎంతో అరుదైన సంఘటన భారతదేశపు అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నతో గౌరవించారు. 1954 లో ఫ్రెంచ్ ప్రభుత్వం అయనకు అవార్డు నిచ్చింది. వాణిజ్య విమానయాన సంస్థకు అయన అందించిన విశిష్టసేవకు గాను ఆయనకు టోనీ జానస్ అవార్డు లభించింది.1988 లో ఆయన ప్రతిష్ఠాత్మకమైన గుగెన్ హేమ్ మెడల్ను పొందారు.జెఆర్డి టాటా తన 89వ ఏట 29 నవంబర్ 1993 లో స్విట్జర్లండ్లోని జెనీవాలో మరణించాడు. ఆయనను పారిస్లోని పెర్ షైజ్ శ్మశానవాటికలో ఖననం చేశారు. ఇండియన్ పార్లమెంట్, అసాధారణంగా ఏ ప్రభుత్వ రాజకీయపదవీ అనుభవించని సామాన్య పౌరుడైన ఆయనకు నివాళిగా సభను వాయిదా వేసింది. మహారాష్ట్ర మూడు రోజు సంతాపదినాలుగా ప్రకటించింది.

# నరరూపరాక్షసుడి పాలన అంతమొందించాలి

✍ జయభేరి, ఖమ్మం, నవంబర్ 28

సిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రజల విముక్తి కోసం పోరాడుతోందని, ఈ ఎన్నికలలో ఒక్క సీటు తీసుకుని 118 సీట్లలో సిపిఐ నేతలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషిచేస్తున్నారని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మంలోని సాయిగణేష్నగర్లో తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ నేత నారాయణ ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణలో బెదిరింపులకు భయపడకుండా ప్రలోభాలకు లొంగకుండా నిజాలు నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తున్న మీడియా సంస్థలు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. నరరూపరాక్షసుడి పాలన అంతమొందించాలని అన్ని పార్టీలు కాంగ్రెస్కు మద్దతు తెలిపాయన్నారు. ఇక వార్ వన్ సైడ్ అని, కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంశివరావుతో సహ అందరు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం చిత్తశుద్ధితో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేస్తున్నారు.ఆర్టీసీని అడ్డం పెట్టుకుని దుర్మార్గాలకు, దోపిడీకి పాల్పడ్డారని, ఆర్టీసీ కార్మికులు ఆందోళనలో ఉన్నారని, సింగరేణి కార్మికులను కంటికిరెప్పలా కాపాడుకుంటామని పొంగులేటి అన్నారు. రైతు బంధును అడ్డం పెట్టుకుని సీఎం కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని, నోటిఫికేషన్కు ముందు ఎందుకు రైతు బంధు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. దుర్మార్గంగా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లుతున్నారని, రైతు బంధు అడ్డుకున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు వ్యాఖ్యలవల్లే ఎలక్షన్ కమిషన్ రైతు బంధు నిలిపి వేసిందని, దీనికి హరీష్ రావే కారణమన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసం చేస్తోందని పొంగులేటి విమర్శించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ నేత ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని, డిసెంబర్ నెలాఖరులోగా రైతుల ఖాతాలలో నగదు జమచేస్తామని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ మానస పుత్రికని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలేరు నియోజకవర్గంలో తనను ఓడించటానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని చేశారని, వందల కోట్ల అవినీతి సొమ్ము విచ్చలవిడిగిగా వెదజల్లుతున్నారన్నారు. పాలేరులో కేసీఆర్ ఆటలు సాగవని, తాను గెలవడం ఖాయమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు.





# వీధి కుక్కల వీరంగం

## నలుగురిపై దాడి తీవ్ర గాయాలు

గోనెగండ్ల మండల కేంద్రంలో కుక్కకాటు భారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న ప్రభుత్వ అధికారుల్లో మాత్రం చలనం లేదని జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా తెలిపారు, మండల కేంద్రంలోని శ్రీ చింతలముని నల్లారెడి స్వాముల వారి సత్రంలో నిద్రించే 2 భక్తులపై నిరాశ్రయులైన 2 వృద్ధులపై మంగళవారం రోజు తెల్లవారు జామున వీధి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను జనసేన నాయకులు టీకాలు వేయించారు, గ్రామాల్లో సామాన్య ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాల్సిన స్థానిక నాయకులు ఇళ్లకే పరిమితం కాగా అధికారులకు మాత్రం ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని వారు ప్రశ్నించారు, గాయలైతే పరామర్శలు చేసి బాధితులు చనిపోతే సంతపాలు చేయడం తప్ప ప్రజలకు పరిష్కార మార్గాలు చూపే నాయకులు కరువైపోయారని అవేదన వ్యక్తం చేశారు, దాదాపు మండలంలో 2023" సం" లో 11 నెలల వ్యవధిలోనే 1004 మంది పిల్లలు, మహిళలు, వృద్దులు కుక్కకాటుకు గురికావడం బాధాకరమని అన్నారు, పిల్లలను బడికి పంపాలంటే భయం రాత్రి వేళల్లో సన్నకారు వ్యాపారులు పనులు ముగించుకొని ఇళ్లకు రావాలన్న భయమే కుక్కలు అరిస్తే కరుస్తాయనే భయంతో పరుగులు పెట్టే పరిస్థితులు లెక్కలేనన్ని ఉన్నాయని ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొనే విధంగా కృషిచేసి అధికారుల సహాయంతో వీధి కుక్కలను నియంత్రించాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్నల రాయుడు, సుధాకర్, జనసేన నాయకులు మాలిక్, సుబాన్, మహబూబ్ బాషా, ఇబ్రహీం, రంగస్వామి, జిలాన్ పాల్గొన్నారు,

# బీఆర్ఎస్కు నష్టం తెచ్చిన హరీష్రావు నోటి దురుసు

✍ జయభేరి, సూర్యాపేట :

మంత్రి హరీశ్రావు నోటి దురుసే బీఆర్ఎస్కు నష్టం తెచ్చిందని ఆ పార్టీ నాయకులు వాపోతున్నారు. సరిగ్గా ఎన్నికల ప్రచారం ముగిసే రోజే, వేల కోట్ల ప్రభుత్వ సొమ్ముతో ఓట్లను చట్టబద్ధంగా కొనుగోలు చేసే సువర్ణావకాశాన్ని జారవిడుచుకున్నామనే ఆగ్రహం ఆ పార్టీ నేతల్లో వుంది. రైతుబంధు పథకం కింద 70 లక్షల మంది రైతులకు సాయం అందించేందుకు మూడు రోజుల క్రితం కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన అనుమతిని తాజాగా ఉపసంహరించుకోవడంతో బీఆర్ఎస్ షాక్లో వుంది. అనుమతి ఉపసంహరణకు ప్రధాన కారణం మంత్రి హరీశ్రావు కామెంట్సే అని ఈసీ చెప్పడం గమనార్హం. దీంతో బీఆర్ఎస్ నాయకులంతా హరీశ్రావుపై ఆగ్రహంగా ఉన్నారు. అత్యుత్సాహంతో అసలుకే ఎసరు దెచ్చారనే కోపం తెలంగాణ అధికార పార్టీ నేతల్లో కనిపిస్తోంది. రైతుబంధు పథకం నిధులను రైతుల ఖాతాల్లో వేసేందుకు అనుమతి



ఇచ్చి, ఇప్పుడు వెనక్కి తీసుకోడానికి గల కారణాలను కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. రైతుబంధు నిధుల విడుదలను ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఉపయోగించుకోకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఎన్నికల సంఘం గుర్తు చేసింది. అయితే నిబంధనలను మంత్రి హరీశ్రావు ఉల్లంఘించారని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. పలానా తేదీన, పలానా సమయానికి రైతుబంధు నిధులు ఖాతాల్లో పడతాయని, ఆ సమయంలో మీ ఫోన్లు టింగ్ టింగ్ అంటాయని హరీశ్రావు చెప్పారని ఈసీ పేర్కొంది. బీఆర్ఎస్ తరపున హరీశ్రావు పోటీ చేస్తుండడంతో, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్టు అయ్యిందని ఈసీ స్పష్టం చేసింది. హరీశ్రావు కామెంట్స్పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, పరిశీలించి నిధుల జమకు ఇచ్చిన అనుమతిని వెనక్కి తీసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. దీంతో బీఆర్ఎస్ నాయకులు హరీశ్రావుపై మండిపడుతున్నారు. ఎన్నికల నిబంధనల గురించి తెలిసి కూడా నోరు పారేసుకోవడం దేనికని ప్రశ్నివున్నరు.



### బీఆర్ఎస్ లో చేరిన అచ్చంపేట రాజీవ్ నగర్ కాలనీ యూత్

అచ్చంపేట రాజీవ్ నగర్ కాలనీకి చెందిన యువత ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన యువకులకు గువ్వల బాలరాజు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాని, గౌస్, ఇమ్రాన్, సాయి ప్రసాద్, టౌన్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.



### అచ్చంపేటలో కారు జోరు

అచ్చంపేట ప్రజలందరూ జీబీఆర్ గెలుపు కోరుతున్నారు. ఏ నోట విన్నా ఒకటే మాట.. కారు గుర్తుకే మన ఓటు అని. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా గడప గడపకు నారిమళ్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గువ్వల అందరివాడు

## హ్యాట్రిక్ విజయం ఖాయం.. పట్టణమంతా గులాబీమయం

## భారీగా ర్యాలీలో పాల్గొన్న మహిళలు



**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నవంబర్ 28 తో తెర పడింది. ఈనేపథ్యంలో ప్రచారానికి చివరి రోజున అచ్చంపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పట్టణమంతా గులాబీ మయం అయింది. ఈ ర్యాలీలో మహిళలు భారీగా పాల్గొన్నారు. అచ్చంపేట పట్టణంలో ఎటు చూసినా, ఎక్కడ చూసినా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, గువ్వలకు మద్దతు ఇచ్చే ప్రజలతో నిండిపోయింది. ఇసుక వేస్తే రాలనంత జనం వచ్చి గువ్వలకు మద్దతు ఇచ్చారు. మిమ్మల్ని మూడోసారి గెలిపించుకొని హ్యాట్రిక్ సాధించేలా కృషి చేస్తాం అని గువ్వలకు తమ మద్దతును ప్రకటించారు ప్రజలు.**

ఈ సందర్భంగా భారీ ర్యాలీలో పాల్గొన్న గువ్వల మాట్లాడుతూ.. నేను మీ అందరి వాడిని. మీ అందరి ఓట్లతో నన్ను మరోసారి గెలిపించి ఆశీర్వదించాలన్నారు. తన సతీమణి గువ్వల అమలతో కలిసి ఆయన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. మీ అందరి మంచికోరే ప్రభుత్వం మన అందరి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయంతో గెలిపించాలని కోరారు. అంతకుముందు పట్టణంలో నిర్వహించిన ర్యాలీకి భారీగా మహిళలు వచ్చారు. పార్టీ శ్రేణులు కూడా పాల్గొని విజయవంతం చేశారు. మీ అండదండలతోనే తాను మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తానని గువ్వల ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, ఎన్నికల ఇన్ చార్జి ఇంతియాజ్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### రిస్కు వద్దు.. కారు గుర్తుకే ఓటు గుద్దు

ఒకప్పుడు ఐటీ అంటే బయటి స్టేట్స్ కి పోవాల్సి వస్తుండేది. ఇప్పుడు బయటి స్టేట్స్ నుంచి తెలంగాణకు వస్తున్నారు. ఇది మార్పు అంటే.. ఈ మార్పు కేసీఆర్ తీసుకొచ్చిండు.. రిస్క్ వద్దు.. కారు గుర్తుకే ఓటు గుద్దు.

### గువ్వల గెలుపే లక్ష్యంగా సర్వారెడ్డిపల్లిలో గడప గడపకు ప్రచారం

తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా సర్వారెడ్డిపల్లి గ్రామంలో ప్రతి గడప గడపకు, ప్రతి కాలనీలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఓటరు మహాశయులకు కారు గుర్తుపై ఓటేసి జీబీఆర్ నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### నడింపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం.. ఉప్పెనలా కదిలి వచ్చిన జనం

అచ్చంపేట నియోజకవర్గంలోని నడింపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహిచాంరు. ఈసందర్భంగా ఉప్పెనలా జనం కదిలి వచ్చారు. ఎత్తిన తల దించను.. పట్టిన జెండా విడువను.. కారు గుర్తుకే ఓటేస్తాం.. ఎవడు ఆడపుతాడో చూస్తాం అంటూ నడింపల్లి ప్రజలు ముక్తకంఠంతో నినదించారు.





### వంకేశ్వరం గ్రామంలో ఈవీఎం గురించి అవగాహన కార్యక్రమం

అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో ఈవీఎం గురించి ప్రతి ఇంటికి తిరుగుతూ మండల బీఆర్ఎస్ నాయకులుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. అచ్చంపేట అభివృద్ధి జరగాలంటే, మన ప్రాంతానికి సాగునీరు రావాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజును హ్యాట్రిక్ విజయంతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య, బ్రహ్మయ్య, శ్రీశైలం, సురేశ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్యాణ్, అరవింద్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### సొంత గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా తమ పార్టీలో చేర్చుకుంటోంది. అలా బీఆర్ఎస్ పార్టీ నేత ఎలిమిలేటి శంకర్ ను మభ్యపెట్టి బలవంతంగా కాంగ్రెస్ లో చేర్చుకున్నారు. ఆ తర్వాత మళ్లీ ఆయన తన తప్పు తెలుసుకొని సొంతగూటికి చేరారు. మద్దిమడుగు ఆలయ చైర్మన్ విష్ణుమూర్తి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### చిట్లంకుంట గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

పదర మండల పరిధిలోని చిట్లంకుంట గ్రామంలో ఈవీఎం మిషన్ గురించి బీఆర్ఎస్ నాయకులు అవగాహన కల్పించారు. ఒకటో నెంబర్ పై కారు గుర్తుకు ఓటు వేసి గువ్వల బాలరాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కారు గుర్తుకే ఓటేద్దాం, ప్రజలకు సంక్షేమాన్ని అందించే ప్రభుత్వాన్ని గెలిపిద్దాం అని, మరోసారి సీఎం కేసీఆర్, గువ్వల బాలరాజును గెలిపించాలని కోరారు. అభివృద్ధి అంటేనే తెలంగాణ అని, ప్రతి పల్లెలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇరుకింట్లో ఉండేటోళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇచ్చిండు

ఇరుకింట్లో ఉండేటోళ్లని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇచ్చి మార్పు తీసుకొచ్చిండు మా కేసీఆర్.. కేసీఆర్ పాలనలో మేము జబర్దస్త్ గా ఉన్నాం. అచ్చంపేటను కూడా గువ్వల సారు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ చేసిండు. కారు గుర్తుకే మన ఓటు అంటూ అచ్చంపేట ప్రజలు నినదిస్తున్నారు.








జయభేరి
సినిమా



# అక్క చెప్పింది చేస్తా

'ప్రేమించిన వాడికోసం ఎంటి త్యాగానికైనా వెనుకాడని అమ్మాయిగా ఇందులో కనిపిస్తా. ఇందులో నా పాత్ర పేరు సార. మార్వాడీ అమ్మాయిని. తొలి సినిమాకే ఇంతటి మంచి పాత్ర దొరకడం నా అదృష్టం' అని అందాలభామ నూపుర్ సనన్ ఆనందం వ్యక్తం చేసింది. రవితేజ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. వంశీ దర్శకుడు. అభిషేక్ అగర్వాల్ నిర్మాత. ఈ పాన్ ఇండియా చిత్రం ఈ నెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా నూపుర్ మీడియాతో ముచ్చటించి. ' కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 లాంటి పాన్ ఇండియా సినిమాలు ఈ సంస్థనుంచే వచ్చాయి. అలాంటి సంస్థనుంచి వస్తున్న సినిమా నాకు లాంచింగ్ ప్రాజెక్ట్ కావడం అదృష్టంగాక మరేంటి? దర్శకుడు వంశీ నా పాత్రకోసం దాదాపు 200మందిని ఆడిషన్స్ చేసి, చివరకు నన్ను ఎంపిక చేశారు. దాంతో నాపై నాకు కాన్ఫిడెన్స్ పెరిగింది.' అంటూ చెప్పుకొచ్చారు నూపుర్. దర్శకుడు ఎంతో రీసెర్చ్ చేసి, తీసిన సినిమా ఇదని, వంశీ క్లారిటీ ఉన్న దర్శకుడని నూపుర్ అన్నారు. రవితేజ గురించి మాట్లాడుతూ 'ఈ సినిమా ఓకే అవ్వగానే రవితేజగారి సినిమాలన్నీ చూశాను. ఆయన నిజంగా మాస్ మహారాజా.. నోడౌట్. రవితేజగారి టైమింగ్ అద్భుతం. లొకేషన్లో చాలా సపోర్ట్ చేశారు' అని చెప్పారు. తన సోదరి కృతి సనన్ గురించి చెబుతూ 'అక్క కెరీర్ కూడా తెలుగు నుంచే మొదలైంది. నేను హీరోయిన్ అవ్వలనుకుంటున్నానని అక్కకు తెలియగానే ఒకేమాట చెప్పింది. 'ఎక్కడైనా సారే.. నువ్వు నీలా ఉండు' అని. అదే అనుసరిస్తా' అన్నారు నూపుర్..



# హే.. బుజ్జి బంగారం..

పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటిస్తున్న పూర్తి ఫ్యామిలీ, యాక్షన్ ఎంటర్టైనర్ 'ఆదికేశవ'. శ్రీకాంత్ ఎన్.రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం జి.వి.ప్రకాశ్ స్వరాలందించిన 'సిత్తరాల సిత్రావతి' పాట ఇటీవల విడుదల చేస్తే ఆ పాట విపరీతంగా ఆదరణ పొందుతున్నది. ఈ నేపథ్యంలోనే ఈ రోజు మరోపాటు మేకర్స్ విడుదల చేశారు. ఇది పూర్తి రొమాంటిక్ మెలోడి సాగ్. 'హే బుజ్జి బంగారం..' అని సాగే ఈ పాట సంగీత ప్రియులను ఆకట్టుకుంటుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఈ పాటలో శ్రీలీల, వైష్ణవ్‌తేజ్ డాన్స్ మూమెంట్స్ వైరల్‌గా మారి, ప్రేక్షకుల మెప్పును పొందుతున్నాయని తెలుస్తుననది. రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను ఆర్మాన్ మాలిక్, యామిని ఘంటసాల ఆలపించారు. నవంబర్ 10న ఈ చిత్రం విడుదల కానుంది.




# నాలో సీతను చూసినందుకు థ్యాంక్స్

'డైరెక్టర్ నితేష్ తివారీ నాలో సీతమ్మని చూశారనే ఫీలింగ్ చాలాబావుంది. నిజంగా ఇది అరుదుగా దొరికే అదృష్టం' అంటూ ఆనందం వ్యక్తం చేసింది అందాలభామ సాయిపల్లవి. త్వరలోనే వెండితెరపై ఆమె మహాసాధ్వి సీతగా కనిపించనున్న విషయం తెలిసిందే. తనకు ఈ పాత్ర దొరకడంపట్ల సాయిపల్లవి చెన్నయ్‌లోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో ఆనందం వ్యక్తం చేసింది. ' ఎప్పుడెప్పుడు షూటింగ్‌కి పిలుస్తారా.. అని ఎదురుచూస్తున్నాను. ఇది నాకో ఛాలెంజ్. ఎందుకంటే లెజెండ్రీ ఆర్టిస్టులు చేసిన పాత్ర అది. వారు చేసిన దాంట్లో టెన్ పర్సంట్ చేసినా బాగా చేసినట్టే. త్వరలోనే కథ వినడానికి ముంబాయ్ వెళ్లబోతున్నాను. రామాయణం అందరికీ తెలిసిందే. అయితే నితేశ్ రామాయణాన్ని వినడానికి ఆతృతగా ఉన్నా. ఇండియన్ స్క్రీన్‌పై చాలా రామాయణాలు వచ్చాయి. కానీ వాల్మీకి రామాయణాన్ని ఎవరూ పరిపూర్ణంగా చెప్పలేదు. ఈ సినిమా ఆ లోటును తీరుస్తుందనే ఆశతో ఉన్నాను. మరోసారి నితేశ్‌గారికి థాంక్స్. నాలో సీతమ్మని చూసినందుకు' అంటూ సంతోషం వ్యక్తం చేసింది సాయిపల్లవి.

# సామాన్య యువకుడి ప్రస్థానం

విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహా శెట్టి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. మార్చి 8న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'చీకటి ప్రపంచంలో సాధారణ స్థాయి నుంచి ధనవంతుడిగా ఎదిగిన ఓ యువకుడి ప్రస్థానాన్ని ఈ సినిమా ఆవిష్కరిస్తుంది. ఈ క్రమంలో అతను ఎదుర్కొన్న సవాళ్లు, రాజకీయ పరమైన సంఘర్షణ భావోద్వేగభరితంగా అనిపిస్తుంది. విశ్వక్‌సేన్ శక్తివంతమైన పాత్రలో కనిపిస్తారు. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నది' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: అనిత్ మాదాడి, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ నడికుడికర్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com